శెట్టి సరోజనమ్మ మృతి తీరని లోటు

నవతెలంగాణ-కోదాడరూరల్

శెట్టి సరోజినమ్మ మృతి కుటుంబానికి తీరని లోటని బీఆర్ఎస్ పార్టీ మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. శనివారం నడిగూడెం మండలం సిరిపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టి వెంకట నారాయణ తల్లీ శెట్టి సరోజినమ్మ దశదినకర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం మండల జడ్పీటీసీ బాణాలకవిత నాగరాజు, చిలుకూరు మండల జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషనాగేంద్రబాబు, చిలుకూరు మండల ఎంపీపీ ప్రశాంతి కోటయ్య, బీఆర్ఎస్ మాజీ మండల కార్యదర్శి వట్టికూటి చలపతి, నడిగూడెం మండలం యూత్ అధ్యక్షుడు ముత్యాల, ప్రవీణ్‌కుమార్, మాజీ ఎంపిటిసి కొత్తపల్లి తిరుపయ్య తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నిరంతరం కృషి చేస్తున్నారని బీఆర్ఎస్‌మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం మండలపరిధిలోని బండరామారం గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామాభివృద్ధి పన ఎలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రణీత జేసీరెడ్డి, ఉపసర్పంచ్ పులుసు ఇందిరఉప్పలయ్య, వార్డు సభ్యులు కొల్లూరి అంజయ్య, రమేశ్, డీలర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

స్థాయిని తగ్గించుకొని అబద్ధాలు చెప్పిన మోడీ

- తెలంగాణ మీద, సీఎం కేసీఆర్ మీద మరో సారి అక్కసు వెళ్లగక్కిన వైనం
- అవినీతిలో కాంగ్రెస్‌ను మించిన బీజేపీ
- వరంగల్‌లో.. ప్రధాని మోదీ ప్రసంగంపై నిప్పులు చెరిగిన మంత్రిజగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రధాని హోదాలో ఉన్న ప్రధాని మోడీ స్థాయిని తగ్గించుకొని అబద్ధాలు చెప్పారని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. వరంగల్‌లో సభలో ప్రధాని మోడీ ప్రసంగంపై శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ నిప్పులు చెరిగారు. మరోసారి తెలంగాణ మీద, సీఎం కేసీఆర్ మీద మోడీ తన అక్కసు వెళ్లగక్కారన్నారు. అవినీతిలో బీజేపీ కాంగ్రెస్‌ను మించిపోయిందన్నారు. మధ్యప్రదేశ్, గుజరాత్, కర్నాటకలో జరిగిన అవినీతే బీజేపీ పాలనకు సాక్ష్యమన్నారు. తమ బండారం ఎక్కడ బయటపడు తుందన్న భయంతో కేసీఆర్ కుటుంబంపై మోడీ అవాక్కులు, చవాక్కులు పేలుతున్నారని విమర్శించారు. రాఫెల్ కుంభకోణం, బ్యాంకులకు రూ.లక్షల కోట్లు టోకరా బెట్టిన బడాబాబులే నీ కుటుంబసభ్యులేనన్నారు. కొద్దిమంది కోసం దేశాన్ని తాకట్టు పెట్టిన ఘనుడు ప్రధాని మోడీఅన్నారు. చైతన్యవంతమైన వరంగల్ తెలంగాణ ప్రజానీకం మోడీ అబద్ధాలు నమ్మరని తెలిపారు. కేంద్రం సహా బిజెపి పాలిత రాష్ట్రాల కంటే అన్ని రంగాల్లోనూ తెలంగాణ ముందంజలో ఉందన్నారు. దీని కారణంగానే తెలంగాణపై, సీఎంకేసీఆర్‌పై అబద్ధపు ప్రచారానికి మోడీ శ్రీకారం చుట్టరాని ధ్వజమెత్తారు. రాహుల్, మోడీ ఇద్దరూ తోడు దొంగలేనని, దేశం నాశనానికి కారకులు ఇద్దరేనని తెలిపారు. ప్రజల మధ్య చిచ్చు పెట్టి ప్రభుత్వాలను కూల్చడమే బీజేపీ సర్కార్ పని అని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్‌కు ప్రజల మనసులో స్థానం లేదన్నారు. బీజేపీ దుర్మార్గపు పాలనకు త్వరలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ చరమగీతం పాడబోతున్నారని పేర్కొన్నారు.

కేసీఆర్‌పై మోడీ వ్యాఖ్యలు విచారకరం

- విలేకరుల సమావేశంలో శాసన మండలి చైర్మెన్ గుత్తా



నవతెలంగాణ-మిర్యాలగూడ

కేసీఆర్‌పై ప్రధానమంత్రి మోడీ చేసిన వ్యాఖ్యలు విచారకరమని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావుతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. హన్మకొండలో జరిగిన బీజేపీ బహిరంగ సభలో ప్రధాని మోడీ చేసిన ప్రసంగంపై ఆయన ఘటుగా స్పందించారు. తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన ప్రతిసారి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కేవలం ఇక్కడి ప్రభుత్వంపైన అవాకులు చవాకులు పేలడం, అసత్యాలు మాట్లాడడం అలవాటుగా మారిందన్నారు. ప్రధాన మంత్రి మోడీ తెలంగాణ రాష్ట్రానికి ఏం చేయగలరో చెప్పకుండా ఉపన్యాసం ఇచ్చి ఉత్త చేతులతో వెళ్లిపోవడం పరిపాటిగా మారిందని చెప్పారు. తెలంగాణ ప్రజలకు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా బీజేపీ చేసిన ఒక్కటంటే ఒక్క మంచి పని అయినా చెబితే బాగుండేదని పేర్కొన్నారు. గత తొమ్మిది సంవత్సరాలలో అడుగడుగునా తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని, బీజేపీఈ అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని గుర్తుంచుకొని, రానున్న ఎన్నికల్లో కచ్చితంగా ఆ పార్టీని తెలంగాణ నుంచి ప్రజలు తన్ని తరిమేస్తారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని అన్యాయాలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలల్లో దేశంలోనే మొదటి, రెండవ, మూడోవ స్థానాల్లో ఉందన్నారు. మత విశ్వాసాలను దెబ్బతీసి ప్రజల మధ్య విభేదాలు సృష్టించేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి దేశంలోనే అగ్రభాగంగా నిలిచిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఇప్పుడు దేశానికి అన్నం పెడుతుందని చెప్పారు. ధాన్యం కొనలేమని కేంద్రం చేతులెత్తేసిన రాష్ట్రంలో పండిన ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నారని తెలిపారు.

రూ.లక్ష రుణమాఫీ అమలు చేయాలి



- రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్

ప్రభుత్వం రైతులకు ఇచ్చిన లక్ష రూపాయల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని నర్ర రాఘవరెడ్డి భవనంలో సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వానాకాలం సీజన్ ప్రారంభమైన కూడా నేటికీ రుణమాఫీ ఇవ్వలేదన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన ప్రభుత్వం వాటికి సంబంధించిన డబ్బులను రైతుల ఖాతాలో నేటికీ జమ చేయకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని, ధాన్యానికి సంబంధించిన డబ్బులను రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్నవింకులు, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ, సీఐటీయూ జిల్లా నాయకులు ఒంటిపాక వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు లూర్దు మారయ్య, కేవీపీఎస్ జిల్లా నాయకులు ఉంటేపాక కృష్ణ, మహిళా సంఘం జిల్లా నాయకులు బహు రోజు ఇందిరా, చిన్నబోయిన నాగమణి, గీత సంఘం జిల్లా నాయకులు కొప్పుల అంజయ్య పాల్గొన్నారు.

బెదిరింపులకు భయపడేది లేదు

- హక్కులు సాధించేంత వరకు సమ్మె విరమించేది లేదు
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఉన్నతాధికారులు కార్మికులపై బెదిరింపులకు పాల్పడటం సరైనది కాదని, కార్మికుల హక్కులు సాధించేంతవరకు సమ్మె కొనసాగిస్తామని, బెదిరింపులకు భయపడబోమని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి హెచ్చరించారు. శనివారం గ్రామపంచాయతీ రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో నల్లగొండ ఎంపీడీవో కార్యాలయం ముందు మూడో రోజు జరుగుతున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులను అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, నాయకులు అవహేళన చేస్తూ 8500 రూపాయల వేతనం తీసుకుంటున్న మీకు ఇంకా జీతం పెంచాలా అన్నట్లుగా సంబోధించడం సరైనది కాదన్నారు. కార్మికులు ఒకేరోజు మెరుపు సమ్మెలోకి వెళ్లలేదని రెండు నెలల క్రితమే ప్రిన్సిపల్ సెక్రెటరీకి సమ్మె నోటీసు ఇచ్చి తమ సమస్యలు పరిష్కరించాలని కోరరని, అయినా ఇప్పటికీ రెండు నెలలు కావస్తున్నా కార్మికులను పట్టించుకో లేదని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు వచ్చే జీతం సరిపోక అర్ధాకళితో అలమటిస్తున్న కార్మికులు నేడు రోడ్డుమీదికి ఎక్కి సమ్మెలోకి వెళ్లవలసి వచ్చిందని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులలో అత్యధికులు దళితులు, అనగారిన వర్గాల వారు, మహిళలు గ్రామపంచాయతీ సిబ్బందిగా ఉన్నారు. వారందరినీ అవమానిస్తూ పీకి పడేస్తా అనడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో కార్మికులను పెట్టి పని చేయిస్తే అడ్డుకుంటామని అన్నారు. రాబోయే ఎలక్షన్లలో గ్రామపంచాయతీ సిబ్బంది బుద్ధి చెప్పే సమయం దగ్గరలోనే ఉందని కార్మికుల పట్ల అవహేళన భావం ఉండకూడదని హితవు పలికారు. 8500 రూపాయలతో కుటుంబం ఎలా గడపాలో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాగే బెదిరింపులకు పాల్పడితే అడుగడుగునా అడ్డగిస్తామని, గ్రామపంచాయతీ కార్మికుల హక్కులు సాధించేంత వరకు సమ్మె కొనసాగుతుందని, ఎలాంటి బెదిరింపులకు భయపడమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరవధిక సమ్మెకు బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఆర్గనైజ్ సెక్టార్ కార్యదర్శి ఒంటెపాక యాదయ్య, నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జి దున్న లింగస్వామి, జిల్లా నాయకులు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు పూర్తి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నల్లగొండ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ, యూనియన్ అధ్యక్షులు కాశమల్ల రాములు, ప్రచార కార్యదర్శి ఇరిగి ఎల్లేష్, వడ్డెగాని యాదగిరి, దున్న అనిల్, పోలే నాగమణి, చింతకింది భద్రయ్య, రాములు, కళావతి, సమీనా, నిర్మల, జయ రాములు, మహేష్, శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌కు గుండాల సర్పంచ్ రాజీనామా

- పార్టీనే నమ్ముకున్నా గుర్తింపు, గౌరవం లేదని ఆవేదన
- కేసులు ఎదుర్కొని ఆర్థికంగా నష్టపోయాం

నవతెలంగాణ-గుండాల

గుండాల సర్పంచ్ చిందం వరలక్ష్మీ, ఆమె భర్త ఉద్యమ నాయకుడు చిందం ప్రకాష్ బీఆర్ఎస్ కు రాజీనామాచేశారు. ఉద్యమంలో, పార్టీ స్థాపించిన నాటి నుంచి పార్టీనే నమ్ముకుని పని చేస్తున్నా తనను పట్టించుకోవడం లేదని, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అడుగడుగునా తమను అణిచివేస్తూ అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి శనివారం రాజీనామా చేస్తూ ప్రెస్ నోట్ విడుదల చేశారు. బీఆర్ఎస్ ను స్థాపించిన నాటి నుంచే పార్టీలో ఉండి తెలంగాణ ఉద్యమ ంలోఎంతో పోరాడామని, ఎన్నో కేసులు ఎదుర్కొని ఆర్థికంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఒడిదుడు కులను ఎదుర్కొని పార్టీ బలోపేతానికి కృషి చేశామని, అయినా పార్టీలో కనీస గుర్తింపు ఇవ్వడం లేదని వాపోయారు. 2014లో ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోసం తనతో పాటు ఉద్యమ నాయకులైన పలువురు ఉద్యమ నాయకులు కష్టపడి పని చేశామని, అయినా తమను విస్మరించడం తీవ్రంగా కలిచివేసిందన్నారు. ఉద్యమ నాయకునిగా తనను కార్యకర్తలు రెండు సార్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షునిగా కోరుకున్నప్పటికీ కార్యకర్తల అభిప్రాయానికి విరుద్ధంగా ఎమ్మెల్యే అనుయాయులకు పదవి కట్టబెట్టినా పార్టీ కోసమే పని చేశానన్నారు. కస్తూర్బా పాఠశాలలో ఓ నిరుపేద మహిళకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరగా ఎమ్మెల్యే తనపై కోపంతో ఆర్థికంగా ఉన్న స్థానికేతరులకు ఉద్యోగం ఇచ్చారని తనను అవమానించారని ఆరోపించారు. గత సంవత్సరం తన కొడుకు చనిపోతే సానుభూతి తెలుపకపోగా తనను పోలీస్ కేసులతో ఇబ్బంది పెట్టారని, గ్రామపంచాయతీ నిధుల్లో అవినీతికి పాల్పడ్డామని పార్టీ నాయకులే కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా ఆ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళితే వారికే సహకరించడం, తనను ఎంతో మానసికక్షోభకు గురి చేసిందన్నారు. ఉద్యమ నాయకునిగా, పార్టీ విధేయునిగా తనకు గుర్తింపు, గౌరవం లేనప్పుడు పార్టీలో ఉండలేనంటూ రాజీనా చేసినట్టు తెలిపారు. ఇదిలా ఉండగా బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన సర్పంచ్ చిందం వరలక్ష్మీ ప్రకాష్ త్వరలోనే భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నట్టు తెలిసింది.



రొడ్డ శంకరయ్య మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం ఆరేగూడెం గ్రామానికి చెందిన రొడ్డ శంకరయ్య మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటు అని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, గంగదేవి సైదులు అన్నారు. శనివారం ఆరేగూడెంలోని శంకరయ్య భౌతికకాయంపై వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా గ్రామ పంచాయతీలో వాటర్‌మెన్‌గా, కార్మికునిగా పనిచేసి ప్రజలకు అనేక సేవలు అందించారన్నారు. వారివెంట నాయకులు పిసాటి శంకర్‌రెడ్డి, చీరిక సంజీవరెడ్డి, రొడ్డ రమేశ్, బద్దం అంజయ్య, లింగస్వామి, సుక్క ముత్తమ్మ, వెంకటేశం, గుడ్డేటి పాపయ్య, వెల్మర్తి నర్సింహా, సబిత పాల్గొన్నారు.



PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s. Shriram Finance Limited, Ghatkesar Branch, Medchal-Malkajgiri District, is dealing with financing business. In the course of business, **Sri Jella Chandrashekar, S/o. Jella Mallesh, aged about 38 years, Occupation: Weaver, R/o. H.No.1-69, Koyyalagudem Village, Choutuppal Mandal, Yadadri-Bhongir District,** has approached our client for trade finance and accepted to deposit his title deeds in the respect of the property **SCHEDUE OF PROPERTY:-** All that House bearing No.1-100, Assessment No.107, Constructed with brick walls and ACC Roof built up area 700 square feet, covered with Ground Floor, total area (including built up and open place) 180 square yards or equivalent to 150.48 square meters, Situated at Gramakantam, Koyyalagudem Village and Grampancha yat, H/o. Devalamma Nagaram Village, Choutuppal Mandal, Yadadri-Bhongir District and bounded by:- North House of Macharla Srihari, South: Plot of Jella Srinivas, East :16" Wide Road, West: 5" Wide Lane after House of Varkala Adi Narayana, as security for the loan availed by him. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this public ation or else our client will proceed with the transaction.

M.VANAMA RAJU
ADVOCATE, HYDERABAD.
Mobile No.9963874156.

PUBLIC NOTICE

The general public are hereby informed that **Gaddam Sirisha W/o G.Swamy** has approached M/s Shriram Finance Ltd , Shalibanda Branch, Hyderabad for depositing her title deeds by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (3) Three days from today, failing which the loan amount will be sanctioned to **Gaddam Sirisha W/o G.Swamy** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that piece and parcel of Open House Plot admeasuring 225.00 Sq.Yds., or equivalent to 188.12 Sq.Mtrs., in Sy.No.2/C, 2/E,2/F Situated at:Inside Residential Zone, Chimiryala Village,Narayanapur Revenue Mandal, Under:Chimiryala Grama Panchayat, Yadadri Bhuvanagiri District, Registration Sub-District:Choutuppal and Regd Dist: Nalgonda and Bounded as Follows:North : Plot of Gaddam Narsimha Sold to Gaddam Lingaiah South : 30'-0' Wide Road, East : Plot of Chakali Narsamma Sold to Gaddam pentamma West : Land of Survi Yadamma Sold to House of Sukka Mallamma

For NomosVistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad 29.
Dt:- 30-06-2023 Mob:-9849091266

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s. Shriram Finance Limited, Ghatkesar Branch, Medchal-Malkajgiri District, is dealing with financing business. In the course of business, **Smt. Jampala Geethavani, W/o. Jampala Srisailam, aged about 39 years, Occupation: Self Employee, R/o. House No.2-26,Lingojigudem Village, Choutu ppal Mandal, Yadadri-Bhongir District,** has approached our client for trade finance and accepted to deposit her title deeds in the respect of the property **SCHEDUE OF PROPERTY:-** All that piece and parcel of House No.2-27/A/1, Assess ment No.1256300496, Constructed with brick walls and ACC Roof built up area 400 square feet, covered with Ground Floor, total area (including built up and open place) 60 square yards or equivalent to 50.16 square meters, Situated at Lingojigudem Village, under Choutuppal Municipality Limits and Mandal, Yadadri-Bhongir District and bounded by:-North : 8" Wide Lane, South House of Jampala Galaiah, East Open Place of B. Mahender, West 20" Wide Road, as security for the loan availed by her. If any person or persons having any claim or interest in the above property may approach the unde rsigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M.VANAMA RAJU
ADVOCATE, HYDERABAD.
Mobile No.9963874156.

PUBLIC NOTICE

The general public are hereby informed that **Kadari Shiva S/o Kadari Ramulu** has approached M/s Shriram Finance Ltd , Shalibanda Branch, Hyderabad for depositing her title deeds by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (3) Three days from today, failing which the loan amount will be sanctioned to **Kadari Shiva S/o Kadari Ramulu** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that piece and parcel Dilopidated House No.4029, Assesssment No.510,admeasuring: 121.00 Sq.Yds., or equivalent to 101.56 Sq.Mtrs.,(Now in the shape of Open Place) Situated at: Nelapatla Village, Choutuppal Mandal, Yadadri Bhuvanagiri District,under: Grampanchayat Nelapatla, mandal Parishad Choutuppal, Z.P Yadadri Bhuvanagiri, Gramakantam Limits,Under Registration Sub-District:Choutuppal Regn Dist: Nalgonda and Bounded as Follows:North : Open Place of Kadari Ramulu, South : House of Kadari Narsimha, East : Open Place of Neighbours West : 20' Wide Road

For NomosVistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad 29.
Dt:- 30-06-2023 Mob:-9849091266

18 నుండి సాగర్‌లో వ్యకాస కేంద్ర కమిటీ సమావేశాలు

- వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ-సూర్యాపేట

ఈనెల 18 నుండి 19 వరకు నల్లగొండ జిల్లాలోని నాగార్జున సాగర్‌లో జరిగే అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం కేంద్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన ఆసంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధిహామీ చట్టాన్ని కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుండి చట్టం స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తూ చట్టం రద్దుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. ప్రతిఏడాది బడ్జెట్ తగ్గిస్తూ కూలీల నోట్లో మట్టి కొడుతుందని విమర్శించారు. ఉపాధి హామీ చట్టం కూలీలకు వరం లాంటిదని, ఈ చట్టం రావడం మూలంగా వ్యవసాయ కార్మికులకు ఉపాధి దొరికిందన్నారు. వలసల నివారణ కోసం తీసుకువచ్చిన ఉపాధిహామీ చట్టం మౌలిక స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించడం దుర్మార్గమైన చర్యని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టం రావడం మూలంగా వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలు పెరిగాయని గుర్తు చేశారు. తద్వారా ఈ దేశంలో ఉన్న కోట్లాది మంది వ్యవసాయ కార్మికులు రెండు పూటలా కడుపునిండా భోజనం చేశారని అన్నారు. అలాంటి చట్టాన్ని రద్దు చేస్తే పేదలు ఆకలి చావులకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో 22 కోట్ల మంది వ్యవసాయ కార్మికులు రెక్కాడితే కానీ డొక్కాడని పేద ప్రజలు ఉన్నారని, వారికి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమగ్ర కేంద్ర శాసన చట్టం తీసుకురావాలని కోరారు. ఉపాధి హామీ లో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. సమాజంలో నూటికి 70 శాతం మంది ఉన్న వ్యవసాయ కార్మికులు పుట్టడు కష్టంతో ఉంటూ సంపదను సృష్టిస్తూ సమాజానికి భోజనం పెడుతున్న వీరికి ఉండటానికి ఇల్లు, జబ్బు చేస్తే వైద్యం, పిల్లలకు విద్య అందుబాటులో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయంలో యాంత్రీకరణ రావడం మూలంగా వ్యవసాయ కార్మికులకు పని దొరకడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న దవాలకోరు విధానాల వల్ల రోజురోజుకు పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మీ పథకం కింద నిర్మించే ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు కేటాయించి పేదల ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. జూలై 17న ఉపాధి హామీ చట్ట రక్షణ- ఉపాధి కూలీల పాత్ర అనే అంశంపై మిర్యాలగూడ పట్టణంలో జాతీయ సెమినార్ జరుగుతుందని తెలిపారు. సెమినార్‌కు అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు ,రాజ్యసభ సభ్యులు శివదాసన్, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ. విజయరాఘవన్, బి. వెంకట్ హాజరవుతున్నారని చెప్పారు. సెమినార్‌కు ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి పెద్దఎత్తున వ్యవసాయ కార్మికులను, ఉపాధి కూలీలను తరలిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సదస్సుకు జిల్లా నుండి పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్నవెంకులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం, జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగ జానయ్య, నారసాని వెంకటేశ్వర్లు, పోసనబోయిన హుస్సేన్, జిల్లా సహాయ కార్యదర్శి పఠాన్ మహబూబ్ అలీ, నల్లమేకల అంజయ్య, కడెంకుమార్, జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి, దోసపాటి భిక్షం, ఉయ్యాల పారిజాత, గుంజ వెంకటేశ్వర్లు , కొండమడుగుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR AT NALGONDA DISTRICT
FILE NO.A.A/C.F/N0.332/2022

BETWEEN:

M/S SURYAPETA CHIT FUND PVT LTD. SURYAPET BRANCH,
REP BY ITS MANAGING DIRECTOR/FORMEN POLA RADHAKRISHNA ... DISPUTANT

AND

GADUSU SHIVARAM REDDY & OTHERS ... OPPONENTS

To,

1) Gadusu Shiva Ram Reddy S/o Malla Reddy, Age: 30 yrs, H.No: 2-1-72/3/3/1, Near Reddy Hostel, Sai Nagar , Suryapet, Ma&Dist: Suryapet. Disignation: Seniour Assistant, Municipality Department, Suryapet.
2) Bommidi Parashu Ramulu S/o Venkulu, Age: 34 yrs, H.No: 1-1-173, Near J J Nagar, Ma&Dist: Suryapet. Disignation: Municipality Office Health Department, MA&Dist: Suryapet.
3) Kodi Mahender S/o Somulu, Age:44 yrs, H.No: 3-12-5/c, Rajeev Nagar, Suryapet, Ma&Dist: Suryapet. Disignation: Public Health Worker, Muncipality Office, Ma&Dist: Suryapet.
4) Baraparthi Prabhakar S/o Ramulu, Age:49 yrs, H.No: 3-11-25/A8, Rajeev Nagar, Ma&Dist: Suryapet. Disignation: T.P. Chainman, Muncipality, Ma&Dist: Surypaet.
5) Danthala Prasad S/o Janaiah, Age:54 yrs, H.No: 3-9-31, Near Hanuman Temple, MRO Office Road, Ma&Dist: Suryapet. Disignation: Chain Man, Muncipal Office, Suryapet, Dist: Suryapet.
6) Chittaluri Shashi Kumar S/o Chandra Mouli, Age: 27yrs, H.No: 1-136, Vill: Chirra Gudur, Ma: Addagudur, Dist: Yadadri, Disignation: Town Planning Building Overseer, Muncipality Office, Ma&Dist: Suryapet.

Whereas the Above named disputed filled the Dispute against all the opponents non payment of subscription U/S. 32 of Chit fund act 1982 you are hereby required to appear before the Deputy Registrar of Chits/ Arbitrator Nalgonda in person or by Pleader duly on 24.07.2023 at 11.00 a.m. into showcause why the application should not be complied with that we may cause for to be done Also take notice that in default of your appearance is made on the above mentioned date and time and no counter is filled the case will be diposed on its merits as exparte.

// By order the Dy. Registar of Chits/ Arbitrator Nalgonda Town and Dist. //

PUBLIC NOTICE

The General Public Is hereby informed that our client M/s. Shriram Finance Limited, Valigonda Branch, Yadadri-Bhongir District, is dealing with financing business. In the course of business, **Sri Gade Rajkumar, S/o. Bixamaiah, aged about 27 years, Occupation: Agriculture, R/o. Dubbaka Village, Ramannapet Mandal, Yadadri-Bhongir District,** has approached our client for trade finance and accepted to deposit his title deeds In the respect of the property

SCHEDUE OF PROPERTY:-

All that the Residential House bearing H.No.3-101 North Part, Assessment No.433, Gramakantam, Constructed with brick walls and built up area RCC Roof 222.75 square feet and built up area ACC Roof area 162.0 square feet total area (including built up and Open Place) admeasuring an area of 59.4 square yards or its equivalent to 49.65 square meters, Situated at Dubbaka Village and Grampanchayat, Ramannapet Mandal and SRO. Yadadri-Bhongir District and bounded by:- **North** : Open Place of Gade Yadamma, **South** : House of Gade Parameshwar H.No.3-101 South Pan, **East** : Bazar, **West** : House of Gundala Sattaiah, as security for the loan availed by him. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M.VANAMA RAJU
ADVOCATE
HYDERABAD. Mobile No.9963874156

టి.సి. పోయినది

నేను అనగా గురిజ కృష్ణయ్య తండ్రి: బాల నరసింహ గ్రామం మాంద్ర మండలం నార్కట్‌పల్లి, నల్లగొండ జిల్లా. తేది:25.06.2023 రోజున మాంద్ర గ్రామం నుండి నల్లగొండకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా నా సర్టిఫికెట్లు పడిపోయినవి అందులో నా యొక్క టి.సి. ఉన్నది దొరికినవారు సెల్:7675898365 అందజేయ గలరు.

మహారాజశ్రీ సూర్యాపేట ప్రిన్సిపల్ డిస్ట్రిక్ జడ్జిగారి కోర్టులో
ఓ.యస్.నెం.5/2018

మధ్యన:

ఉప్పల నిలిమ భర్త: రవి,వయస్సు:43 సం॥లు,ఇంటి.నెం.1-22-88/28,మార్కెట్ రోడ్,సూర్యాపేట. .....వాది

మరియు

1. కోటయ్య గారి రవీంద్రమూర్తి తండ్రి: తిమయ్య, వయస్సు:55 సం॥లు, వృత్తి: వ్యాపారం, ఫ్లాట్ నెం.305,జగదిష క్లాసిక్ అపార్ట్‌మెంట్,కూకట్‌పల్లి, హైదరాబాద్.
2. మారపల్లి వంశి తండ్రి:చక్రపాణి,వయస్సు:40 సం॥లు, వృత్తి: వ్యాపారం,ఇంటి.నెం.6-3-634/1, గాంధీనగర్, నల్లగొండ.

(ప్రతివాది నెం.1 మరియు 2)
.....ప్రతివాదులు

పై వాది మీపై (ప్రతివాది నెం.1) గౌరవనీయ పై కోర్టులో దావా వేసియున్నారు. ఇట్టి దావాలో మీకు కోర్టు ద్వారా సమన్లు పంపినప్పటికీ అందక తిరిగివస్తు న్నాయి. కావున పై దావా మీ హాజరు నిమిత్తమై తేది:10.07.2023 నాటికి వాయిదా వేసియున్నారు. మీరు తేది:10.07.2023 నాడు ఉదయం 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు గానీ, మీ తరపున న్యాయవాది కానీ హాజరుకాగలరు. లేనిచో పై కేసు మీకు వ్యతిరేకంగా నిర్వహించబడును.

(కోర్టువారి అనుమతితో)

ఇట్లు
పి.నర్సింగారావు
ఓ.వెంకటరాఘవన్
అడ్వకేట్స్,సూర్యాపేట.

రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల15, 16 తేదీలలో హైదరాబాదులోని విజయ విహార్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి విస్తృత సమావేశాలను జయప్రదం చేయాలని అఖిల భారత రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య కోరారు. శనివారం స్థానిక ఎంపీడీఓ పార్కులో సమావేశాల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్‌లో ఎంసీపీఐకి అనుబంధమైన అఖిల భారత రైతు సమాఖ్య, అఖిల భారత వ్యవసాయ కార్మిక సమాఖ్య, తెలంగాణ మైదాన ప్రాంత గిరిజన సంఘాల సమావేశం నిర్వహిస్తున్నట్టు చెప్పారు ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు సైదమ్మ, కిరణ్, కాశి, మోహన్ నాయక్, జ్యోతి, వీరన్న, సందీప్, సైదా నాయక్, లింగమ్మ, ఆదిలక్ష్మి, కార్తిక్, సత్యం పాల్గొన్నారు.

అభివృద్ధికి మద్దతుగా బీఆర్ఎస్‌లోకి వలసలు

నవతెలంగాణ-నకిరేకల్

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు మద్దతుగానే వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నట్టు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. శనివారం రామన్న పేట మండలం నిధాన్‌పల్లి, నకిరేకల్ మండలం గోరెంకపల్లి గ్రామాల నుండి 30 కుటుంబాలు ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చల్ల మల్లమ్మ, చల్ల శ్రీకాంత్, బొడ్డుపల్లి తిరుపతి, ఆగు లింగస్వామి, కొంగలి యేసు, జానయ్య, సైదులు, రాజు, రవి, నాగరాజు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, సర్పంచ్ చెట్టుపల్లి జానయ్య తదితరులు పాల్గొన్నారు.



శ్రీలంక ప్రభుత్వ కార్యదర్శికి సత్కారం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

శ్రీలంక ప్రభుత్వ క్రీడలు, యువజనాభ్యుదయశాఖ కార్యదర్శి డాక్టర్ అమల్ హర్ష డిసిల్వ, శనివారం బుద్ధవనం కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను బుద్ధవనం ప్రత్యేకాధికారి మల్లేపల్లి లక్ష్మయ్య బుద్ధవనం జ్ఞాపిక, బౌద్ధ శాలువాతో సత్కరించారు. శ్రీలంక ప్రభుత్వ కార్యదర్శికి, నాగార్జునకొండలో ని సింహళ విహారం, బుద్ధగోషుడు శ్రీలంక సంఘ నాయకునిగా ఎంపిక కావడం, బుద్ధవనంలో శ్రీలంక ప్రభుత్వం బహూకరించిన 27 అడుగుల అవుకన బుద్ధ విగ్రహం గురించి, బుద్ధవనం బుద్ధిస్ట్ ఎక్స్ పర్ట్ కన్సల్టెంట్, డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పత్రికా సంపాదకులు, కే. రామ చంద్ర మూర్తి, ఇండియన్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు బాలభాస్కర్, బుద్ధవనం ఓఎస్డీ కే. సుధన్‌రెడ్డి, అధికారి, డీఆర్.శ్యాం సుందర్‌రావు పాల్గొన్నారు.

జీపీ కార్మికులపై బెదిరింపులు మానుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తిప్పర్తి మండలం ఇండ్లూరు గ్రామంలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె పట్ల అసహనం వ్యక్తం చేస్తూ తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్న ఆయన వైఖరిని సీఐటీయూ నల్లగొండ పట్టణ సమన్వయ కమిటీ కన్వీనర్ దండంపెల్లి సత్తయ్య ఒక ప్రకటనలో ఖండించారు. సమ్మెలు, పోరాటాల ద్వారా తెలంగాణ సాధించుకున్న ప్రభుత్వ ప్రతినిధి సమ్మెలను హేళనగా మాట్లాడటం దుర్మార్గమైన చర్యగా ఆరోపించారు. ఎమ్మెల్యే మాటలను వెనక్కి తీసుకోవాలని, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనేకమార్లు విజ్ఞప్తి చేసిన స్పందించని ప్రభుత్వం నేడు బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటని పేర్కొన్నారు. కార్మికుల సమ్మెను అవహేళన చేస్తూ అనచాలని చూసిన వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.



ఉప్పల పద్మకు డాక్టరేట్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడకు చెందిన రచయిత్రి, ఉపాధ్యాయిని ఉప్పల పద్మకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. ముదిగంటి సుజాతారెడ్డి కథలు - సామాజిక, సాంస్కృతిక దృక్పథం అనే అంశంపై డాక్టర్ పీవీ. ఉమాశశి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకుగాను ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. ఈ సందర్భంగా ఉప్పల పద్మ మాట్లాడుతూ తన పరిశోధనకు సహకరించిన ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగుశాఖ అధ్యక్షులు డాక్టర్ సీ. కాశీం, పాఠ్యప్రణాళిక సంఘం అధ్యక్షులు డాక్టర్ సాగి కమలాకర శర్మ డాక్టర్ ఎస్. రఘు, డాక్టర్ సూర్యా ధనంజయ్, డాక్టర్ ఏలె విజయలక్ష్మి, డాక్టర్ వారిజారాణి, కవులకు, మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉప్పల పద్మ ప్రస్తుతం మిర్యాలగూడ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నారు. డాక్టరేట్ సాధించిన పద్మను సాహితీవేత్తలు పెరుమాళ్ళ ఆనంద్, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, సాగర్ల సత్తయ్య, డాక్టర్ మండల స్వామి, కుకుడాల గోవర్ధన్, మాదగాని శంకరయ్య, బండారు శంకర్, కనకటి రామకృష్ణ తదితరులుతదితరులు అభినందించారు.

గీత కార్మికులకు సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్


కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10 వ తేదీన నల్లగొండ కలెక్టరేట్ ఎదుట జరిపే ధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామనుగుళ్ల అచ్చాలు కోరారు. చిట్యాలలో శనివారం నిర్వహించిన గీత కార్మిక సంఘం మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా కేటీఆర్ కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులందరికీ ద్విచక్ర వాహనాలను అందించాలని కోరారు. మామిడి హన్మంతు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు గునగంటి కృష్ణయ్య, ఊడుగు సత్తయ్య, మాదగోని దేవయ్య, అంతటి నర్సింహా, బూర్గు శ్రీను, బిక్షమయ్య, వెంకన్న, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

విప్లవయోధుడు జ్యోతిబాసు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతిబాసు ప్రజా సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిన విప్లవ యోధుడని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెంలో జ్యోతిబాసు 109 వ జయంతిని సీపీఐ(ఎం) ఎల్లారెడ్డిగూడెం శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిబాసు చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జ్యోతిబాసు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు దండు రవి, శాఖ కార్యదర్శి దండ నాగరాజు, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షుడు దండు శంకర్, మాడగోని సైదులు, ఐద్వా నాయకులు కల్లూరు యాదమ్మ, దండు ఉషమ్మ, వంటేపాక రేణుక, దండు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-చింతపల్లి

ప్రజా సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, మాజీ సర్పంచులు గౌని జంగయ్య, కురుమేటి బజారు అన్నారు. శనివారం కురుమేడు గ్రామంలో కురుమేడు గ్రామశాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణయ్యగౌడ్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలవేసి కేకును కట్ చేసి వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగింది తప్ప బీఆర్ఎస్ పరిపాలన రాక్షస పరిపాలనగా మారిందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోరటి బుగ్గయ్య సింగిల్ విండో చైర్మెన్ ఉప్పు శేఖర్, కాంగ్రెస్ కుర్మేట్ కమిటీ అధ్యక్షుడు బుర్రి కృష్ణయ్య, మాజీ ఉపసర్పంచ్ బుర్రి వెంకటయ్య, కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు రౌతు యాదయ్య, గౌని సత్తయ్య, కొప్పుల రాములు, ఏకుల జంగయ్య బుర్రి యాదయ్య, చేపూరి వెంకటేష్, కుర్మేటి రామకృష్ణ, బుర్రి యాదయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుర్మేటి అభిలాష్, ఉపాధ్యక్షులు గజ్జ అనిల్, నాగిళ్ల, యాదయ్య, లక్ష్మీపతి, సాలయ్య గజ్జ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

- బెదిరింపులతో ఉద్యమాలను ఆపలేరు
- జేపీసీ జిల్లా చైర్మెన్ లక్ష్మీనారాయణ



పెద్దవూర

నవతెలంగాణ-పెద్దవూర

తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులకు పీఆర్సీ జీవో 60 ప్రకారం 19 వేల కనీస వేతనాలు అమలు చేయాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ జిల్లా చైర్మెన్ చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శనివారం 3వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండలకేంద్రంలో సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు



దామరచర్ల

వెంటనే కనీస వేతనం అమలు చేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాన్నారు. ప్రమాదకరమైన మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి కారోబార్, బిల్ కలెక్టర్ లకు ప్రత్యేక హోదా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యలు పరిష్కరించకుండా అధికారులు అదిరించి బెదిరించి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తే మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇతర కార్మికులను పెడితే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం జేఏసీ రాష్ట్ర కమిటీ తోటి చర్చలు జరిపి పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మంగారెడ్డి, ఊరే ప్రభాకర్, మండల నాయకులు పిట్టల అంజయ్య, రాజారావు, ఆర్.కృష్ణ, శ్రీను, భీమరాజ్, బిక్షం, వెంకటయ్య, యాదమ్మ, చెన్నారెడ్డి, మధు, నరసింహ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది అందరికీ కార్మిక చట్టాలను అమలు చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చండూరు మండల కేంద్రంలో గత మూడు రోజుల నుండి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరవధికసమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి సీపీఐ పక్షాన తన సంపూర్ణ మద్దతు తెలిపి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్, మహనీయుల నియోజకవర్గ అధ్యక్షులు మలిగ యాదయ్య, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు నలపరాజు రామలింగయ్య, మండల కార్యవర్గ సభ్యులు పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగల వెంకటేష్, గీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లె శంకరయ్యగౌడ్, సిహెచ్.ఉషయ్య, గంటా నగేష్, గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్ష, కార్యదర్శులు ఏర్పుల సైదులు, నాంపల్లి శంకర్, సీఐటీయూ మండల కన్వీనర్ మొగుదాల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు ఎం. వినోద్ నాయక్ అన్నారు. గ్రామ పంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మెకు శనివారం మద్దత్తు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ దయనంద్, దామరచర్ల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వాడపల్లి శ్రీరాములు, సైదులు, జహీర్, నాగయ్య, కృష్ణారెడ్డి, జూలమ్మ, మెరమ్మ తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : పంచాయతీ కార్మికులను చూసి రెగ్యులరైజ్ చేసి కనీస వేతనం 19000 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె శనివారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సమ్మె శిబిరాన్ని మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్‌రెడ్డి సందర్శించి మాట్లాడారు. మద్దతు తెలిపిన వారిలో కాంగ్రెస్ నాయకులు ప్రజ్ఞాపూరం సత్యనారాయణ, చల్ల సతీష్, ఎండి.సమద్, లింగాల రాములు, వడ్డే నవీన్, రాధారపు వీరస్వామి, గ్రామపంచాయతీ నాయకులు జిల్లా జేఏసీ కన్వీనర్ కొండ వెంకటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నరకుడు బిందెల నరసింహ, ఎండి షకీల్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహా కార్యదర్శి నల్ల వెంకటయ్య డిమాండ్ చేశారు. మూడవరోజు శనివారం దేవరకొండ ఎంపీడీవో కార్యాలయ ముందు చేస్తున్న సమ్మెకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు.

గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి: సీపీఐ

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామావత్ అంజయ్య నాయక్ డిమాండ్ చేశారు. శాంతి ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆయన సంఘీభావం తెలుపుతూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు



దేవరకొండ

నూనె రామస్వామి, జూలూరు వెంకట రాములు, ఆలమూరు మల్లయ్య, జిల్లా వీరయ్య, ఎర్ర వెంకటమ్మ రామ బొజ్జ దేవరాజ్, అయోధ్య, అంజమ్మ, శీను తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల కన్వీనర్ ఆదిమల్ల సుధీర్ డిమాండ్ చేశారు. కేతేపల్లి మండల కేంద్రంలో శనివారం గ్రామ పంచాయతీ కార్మికులు నిరసన ర్యాలీ నిర్వహించారు. గత మూడు రోజులుగా సమ్మె చేస్తున్న సందర్భంగా వారు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సీఐటీయూ మండల కమిటీ కన్వీనర్ ఆదిమల్ల సుధీర్ పాల్గొని కార్మికులకు తన మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం నాయకులు ఆశీర్వాదం, కోటయ్య, సైదులు, జ్యోతి, శోభ, తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ మర్రిగూడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలంటూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏర్పుల యాదయ్య, యూనియన్ మండల అధ్యక్షులు వట్టిపల్లి హనుమంతు, ఊరుపక్క లింగయ్య, పెరమాండ్ల మంజుల, నరసింహ, ముత్తయ్య ముత్తమ్మ, వెంకటయ్య, సునీత, లచ్చయ్య, రాములు, నరసింహ, తదితరులు, పాల్గొన్నారు.

నాంపల్లి : నాంపల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో



నాంపల్లి

కార్యాలయం ముందు గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల చేపట్టిన నిరదిక సమ్మె శనివారానికి మూడవ రోజుకు చేరుకుంది. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) మండల నాయకులు నాంపల్లి నరేష్, గాదెపాక మరియమ్మ, వెంకటేష్, రవితేజ, అరుణ, వెంకటయ్య, శివ, భూషయ్య,



మర్రిగూడ

ఎల్లయ్య, ఎల్లమ్మ, సైదమ్మ, ఈరమ్మ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : త్రిపురారం మండలం కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె మూడో రోజు శనివారం సమ్మెకు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దైద శీను పాల్గొని మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవోజి సురేష్, ఉపాధ్యక్షులు ముత్తయ్య కోశాధికారి సైదులు, కార్యదర్శి అల్లాడి శీను, మండల గౌరవ అధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, వివిధ గ్రామ పంచాయతీ కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు.

డిండి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. డిండి మండల కేంద్రంలో మూడో రోజు సమ్మెలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నునే వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు లింగమయ్య, గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు జవహర్ లాల్, పర్వతాలు, లింగమ్మ శ్రీను, కృష్ణయ్య, గణేష్గం గంగమ్మ, భారతి, రాములు, రాజు, జంగయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల కోరికను నెరవేర్చిన ఘనత కేసీఆర్‌దే

- శాసన మండలి చైర్మెన్ గుత్తా

నవతెలంగాణ-దామరచర్ల



దశాబ్దాలకుపైగా పోడు భూములను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న గిరిజనులు, ఆదివాసీలకు భూముల పట్టాలు అందించి, వారి చిరకాల కోరికను నెరవేర్చింది ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే అని శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు భాస్కర్‌రావుతో కలిసి దామరచర్ల మండల కేంద్రంలో 581 మంది లబ్దిదారులకు శనివారం పోడు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణలో ఒక లక్షా 51 వేల మందికి ఏకకాలంలో 44.6 లక్షల ఎకరాలపై యాజమాన్య హక్కు పట్టాలు అందించామని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఈ స్థాయిలో ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో అటవీ భూమిపై హక్కులు అందించలేదన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో గిరిజనులకు యాజమాన్య హక్కు పట్టాలు అందించే ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో ఆదివాసీలు, గిరిజనుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక కార్యక్రమాలను చేపట్టిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ డీ.నారాయణరెడ్డి, జిల్లా రైతు బంధు సమితి సభ్యులు కుందూరు వీరకోటిరెడ్డి, జడ్పీటీసీ లలిత-హాతిరం, ఎంపీపీ ధీరావత్ నందిని-రవితేజ, ఆర్డీవో చెన్నయ్య, పడిగాపాటి పెదకోటిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దారగాని వెంకటేశ్వర్లు, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన మెస్‌చార్జీలు అమలు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సైదానాయక్

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

పెంచిన మెస్ చార్జీలను వెంటనే అమలు చేయాలని, స్థానిక గిరిజన బాలుర హాస్టల్‌కు పహరి గోడ నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ అడవిదేవులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గిరిజన బాలుర వసతి గృహాన్ని సందర్శించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన 25 శాతం మెస్ ఛార్జీలను తక్షణమే అమలు చేయాలన్నారు. ప్రభుత్వం 5, 6, 7, 8 తరగతులకు 950 రూపాయలు తొమ్మిది, పది తరగతులకు 1,050 రూపాయలు, ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులకు 1,500 రూపాయలతో భోజనం అందిస్తుందన్నారు. ఈ మెస్ చార్జీలతో విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారని తెలిపారు. స్థానిక మండల కేంద్రంలో ఉన్న హాస్టల్లో ఆటస్థలం లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారని తెలిపారు. తక్షణమే స్థానిక అధికారులు ఆటస్థలం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ



అడవిదేవులపల్లి

కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివానాయక్, భాగ్య, మంగ్యా, తరుణ్ , శ్రావణ, రాఖీ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు పెంచిన మెస్ చార్జీలను వెంటనే అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి సమస్యలపై సర్వే నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగా స్పందించిన ప్రభుత్వం సంక్షేమ, గురుకులాలు, కస్తూర్బా పాఠశాలల విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచుతున్నామని ప్రకటించారన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న పెంచిన మెస్ చార్జీలను అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నకిరేకల్ డివిజన్ అధ్యక్షుడు రవీందర్, ప్రతినిధులు శంకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్ట్ కాల్వ పూర్తికి సహకరించండి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



బ్రాహ్మణవెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్ట్ నిర్మాణంలో భూమి కోల్పోయిన రైతులు ప్రాజెక్ట్ పూర్తికి సహకరించాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో, ప్రాజెక్ట్ పనుల్లో భాగంగా భూమి కోల్పోతున్న నార్కట్‌పల్లి మండలంలోని తిరుమలగిరి గ్రామ రైతులతో శనివారం ఆయన మాట్లాడారు. భూమి కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతులు పెద్ద మనసుతో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, తాసిల్దార్ పులి సైదులుగౌడ్ , సర్పంచులు, జీ.నర్సిరెడ్డి, ఎడమ శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

ముఖ్య మంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో నార్కట్ పల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 21 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ నుండి రూ.9.70 లక్షల రూపాయల మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే చిరుమర్తి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఆర్థిక స్థోమత లేని ప్రజలందరూ సీఎం సహాయ నిధిని సద్వినియోగం చెలుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఆ పార్టీ మండలాధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.



నిరుపేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడు

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ

ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ నియోజకవర్గంలోని 86 మందికి రూ.24.50లక్షలు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం బాధిత కుటుంబాలకు సీఎం కేసీఆర్ అందజేస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్, వైస్ చైర్మెన్ రహత్ అలీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, రమావత్ దాస్రునాయక్, పొన్నబోయిన సైదులు, కుంభం శ్రీశైలంగౌడ్, శీలం శేఖర్‌రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ, ఇలియాస్ పటేల్, స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10న అంగన్వాడీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నాలు జయప్రదం చేయాలని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పొడిచేటి నాగమణి డిమాండ్ చేశారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులకు ఆసరా కళ్యాణ లక్ష్మి తదితర సంక్షేమ పథకాలకు అనర్హురాలని ప్రభుత్వం ప్రకటిస్తుందనీ, అంగన్వాడీలకు ఇటు కనీస వేతనం లేక అటు సంక్షేమ పథకాలు అమలు కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐసిడిఎస్ కు బడ్జెట్‌ను పెంచి అంగన్వాడీ టీచర్స్‌కు కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు సుభాషిని, సూర్యకళ పాల్గొన్నారు.

సమ్మెపై ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

- జేఏసీ జిల్లా చైర్మెన్ లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్రవ్యాప్తంగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత 3 రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాల్సిన అధికార పార్టీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి కార్మికులను తీసేయండి.. కొత్తవారిని పెట్టుకోమని అధికారులను కార్మికుల మీదికి పురిగోల్పడం ఆయన దివాలా కోరు రాజకీయాలకు నిదర్శనమని తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక, సంఘాల జేఏసీ జిల్లా చైర్మెన్ చినపాక లక్ష్మీనారాయణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం తిప్పర్తి మండలం ఇండ్లూరులో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న వారి పట్ల అసహనం వ్యక్తం చేస్తూ తొలగిస్తామని బెదిరించడం అవివేకమని తెలిపారు. 2,50,000 జీతం తీసుకుంటున్న ఎమ్మెల్యేకు 8500 రూపాయలతో గ్రామపంచాయతీ కార్మికులు ఎలా జీవిస్తారో తెలుపాలని ప్రశ్నించారు. తక్షణమే ఎమ్మెల్యే మాటలను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి వారి సమస్యలు తెలియజేసి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఇలాగే అసహనపు మాటలు కొనసాగితే ఎమ్మెల్యే ఎక్కడకి వస్తే అక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్మికులను చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తెలిపారు.



'స్రవంతిరెడ్డి బీఆర్ఎస్ కోవర్టు'

నవతెలంగాణ-చండూరు

కాంగ్రెస్ ఏఐసీసీ పాల్వాయి స్రవంతిరెడ్డి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ కాంగ్రెస్ కార్యకర్తలని బీఆర్ఎస్ కోవర్టులుగా అనడం సరికాదని, తానే బీఆర్ఎస్ కోవర్టుగా పనిచేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోడి గిరిబాబు, పట్టణ అధ్యక్షులు వడ్డేపల్లి భాస్కర్ తెలిపారు. శనివారం ఆ పార్టీ కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ కోవర్టుగా పనిచేసి 20 కోట్లు తీసుకున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మండల అధ్యక్షునిగా ప్రకటించడం తో ఆమె జీర్ణించుకోలేక గాంధీభవన్‌లో లొల్లి చేయడం ఏంతవరకు న్యాయమన్నారు. స్రవంతిరెడ్డి ఏనాడు కాంగ్రెస్ కార్యకర్తల ను పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ గ్రూప్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. తను ప్రవర్తన మార్చుకోకుంటే రానున్న రోజులో కాంగ్రెస్ నుండి సస్పెండ్ చేసేంతవరకు పట్టుపడతామన్నారు. అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైయస్సార్ 74వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వంగూరి యాదయ్య, కల్లెట్ల మారయ్య, పాలకూరి నాగరాజు, జావిద్, రఫీ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

పోడు పట్టాల్లో అక్రమాలను నిరసిస్తూ రాస్తారోకో

నవతెలంగాణ-దామరచర్ల

పోడు భూముల పట్టాల పంపిణీలో అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దామరచర్లలో శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు డీ. సిద్ధు నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వెంకన్న మాట్లాడుతూ మండలంలో పోడు భూముల పట్టాలులో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు ఆరోపించారు. మండల వ్యాప్తంగా పంపిణీ చేసిన 581 పోడు పట్టాలలో సగానికి పైగా అనర్హులకు దక్కినట్లు పేర్కొన్నారు. అధికార పార్టీ నాయకులు, అనర్హులు అధికంగా పోడు పట్టాలు పొందినట్లు చెప్పారు. కబ్జాలో లేకుండానే అధికార పార్టీని అడ్డం పెట్టుకొని అనేక మంది నాయకులు పట్టాలు పొందినట్లు ఆరోపించారు. తక్షణమే విచారణ చేయించి అర్హులకు పట్టాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగు నాయక్, దాసు, కోటిరెడ్డి, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ పరీక్షల్లో పెరల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని పెరల్స్ స్కూల్ విద్యార్థులు గత విద్యా సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల చైర్మన్ డిపి ప్రకాష్, సీఈఓ చంద్రశేఖర్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు 6, 10 స్థానాలు సాధించి బహుమతులు సాధించారని తెలిపారు. అంతే కాకుండా మరో 50 మంది విద్యార్థులు గుర్తింపును సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలు నిరుద్యోగ యువతకు వరం

కోదాడరూరల్ : ప్రముఖ కంపెనీలు వంటి గ్రామీణ ప్రాంతంలో జాబు మేళలు నిర్వహించడం నిరుద్యోగ యువతకు వరం అని కేఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల ప్లేస్మెంట్ అధికారి వీ. వెంకటేశ్వరరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని కేఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ, బిటెక్ పూర్తి చేసిన నిరుద్యోగ యువతి యువకులకు హెచ్ సిఎల్, విప్రో, కాగ్నిజెంట్, బ్యాంకింగ్ కంపెనీలు నిర్వహించిన జాబ్ మేళాను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కంప్యూటర్, ఆంగ్లం పరిజ్ఞానం బావ ప్రకటన సామర్థ్యాలు పెంపొందించుకున్న వారికీ ఉద్యోగ అవకాశాలు సులభంగా వస్తాయన్నారు. ఈ సందర్భంగా 200 మంది నిరుద్యోగ యువతి యువకులు హాజరయ్యారు. జాబ్ మేళాలకు హాజరైన అభ్యర్థులకు ఇంటర్వ్యూ, రాత పరీక్షల ద్వారా ఉద్యోగాలకు ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజినెస్ హెడ్ సందీప్, కిరణ్, రాకేష్, కృష్ణ, కళాశాల అధ్యాపకులు కే.లక్ష్మి, స్వప్న సిబ్బంది పాల్గొన్నారు.



పాత పెన్షన్ సాధనే లక్ష్యం

నవతెలంగాణ-సూర్యాపేట

పాత పెన్షన్ సాధనే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ పనిచేస్తుందని అధ్యక్షకార్యదర్శులు శ్యామసుందర్‌రెడ్డి, నాగేశ్వరరావు తెలిపారు.పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రలో భాగంగా దానికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం స్థానిక పెన్షనర్ల భవన్‌లో వారు ఆవిష్కరించి మాట్లాడారు.ఈనెల 18న యాత్ర జిల్లాకు రాబోతుందని తెలిపారు.రథయాత్రకు ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్‌కుమార్,నాయకులు నారాయణ, సతీష్‌కుమార్, పల్లి వీరారెడ్డి, సురభి శేఖర్, మధుకుమార్, మల్లికార్జున్, మేకవంశీ, ఢీకొండ మహేష్, గుణగంటి సురేందర్, జలగంఅబ్రహం, గద్దల చంద్రశేఖర్, వి.రామయ్య, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



టోకెన్ సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ముత్యాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు మధ్యాహ్నం భోజన కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం కోదాడ పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన మధ్యాహ్న భోజన కార్మికుల పట్టణ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం శ్రీదేవా స్వచ్ఛంద సేవా సంస్థ అనే కొత్త సంస్థను తీసుకొచ్చి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జూలై 10,11,12 తేదీలలో మూడు రోజులపాటు టోకెన్ సమ్మె నిర్వహిస్తున్నట్టు, ఈ మూడు రోజులు మధ్యాహ్నం భోజన కార్మికులు పాఠశాలల్లో భోజనం వడ్డించడం లేదని ముందస్తుగా పిల్లలను ఇంటి నుంచి బాక్సులు తెచ్చుకోవాలని ఉపాధ్యాయులకు సమాచారం ఇచ్చినట్టు తెలిపారు.

ప్రభుత్వం నుండి సమాధానం వచ్చే వరకు ఈ పోరాటం ఆగదని, మధ్యాహ్నం భోజన కార్మికులకు సీఐటీయూ అండగా ఉంటుందని చెప్పారు. ఉద్యమాల్లో కార్మికులు కదిలి రావాలని కోరారు. ఈ సమావేశంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం పట్టణ అధ్యక్ష , కార్యదర్శులు గురజాల తిరుపతమ్మ, సుంకర అన్నపూర్ణమ్మ, రామానుజమ్మ, నాగలక్ష్మి, రమణ, పద్మ, సుజాత, సైదమ్మ కర్ల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



విభజన హామీలు అమలు చేయకుండా ఎలా పర్యటిస్తారు..?

- డీవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కాసాని కిశోర్

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణకి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో ప్రధాని మోడీ ఎలా పర్యటిస్తారని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ అన్నారు.డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం స్థానిక నల్లాలబావి సెంటర్ వద్ద మోడీ తెలంగాణ పర్యటన నిరసిస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తామని చెప్పి మోసం చేశారని ధ్వజమెత్తారు.అలాగే రాష్ట్రంలో కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, మెడికల్ కాలేజ్ ఐఐటీ, ఐఐఎం, త్రిబుల్ ఐటీ ,గిరిజన మైనింగ్ యూనివర్సిటీలు ఎటుపోయాయని ప్రశ్నించారు. ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా తెలంగాణల పర్యటనకు రావడానికి సిగ్గులేదా అని ధ్వజమెత్తారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేసి అధికారంలోకి వచ్చి ఇంతవరకు ఒక్క ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయలేదన్నారు.చూస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతూ ఉన్న ఉద్యోగాలను కూడా పీకేస్తున్నారని ఈ విషయాన్ని యువత గమనించాలని గుర్తు చేశారు. తెలంగాణలో పర్యటించే అర్హత మోడీకి లేదని, ఇవన్నీ అమలు చేసి తెలంగాణకు రావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోటగోపి, పట్నం జిల్లా కార్యదర్శి జే.నర్సింహారావు, ప్రజానాట్య మండలి కార్యదర్శి వేల్పులవెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు కేసగాని భద్రయ్య, ఎండి జహంగీర్, బచ్చలకూర రాంబాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

కోదాడరూరల్:ప్రభుత్వం నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.బిక్షం, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి శనివారం అన్నారు. శనివారం ఈనెల 23న హైదరాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయాలని పట్టణంలోని బాయ్స్ హై స్కూల్ నందు జాయింట్ యాక్షన్ ఫర్ రెస్టోరేషన్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ కమిటీ డివిజన్ ఆధ్వర్యంలో భాగస్వామ్య ఉపాధ్యాయ సంఘాలు టీఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్ సంఘాలతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ అమలుకై దేశవ్యాప్తంగా కార్యక్రమం చేపట్టడం జరిగిందని అందులో భాగంగానే ఈనెల 23న జరిగే సదస్సుకు ఎక్కువమంది ఉద్యోగ, ఉపాధ్యాయులు హాజరై సదస్సును విజంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర స్పందన వేదిక ఉపాధ్యక్షురాలు కేఏ.మంగ, టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రామ నరసయ్య, నాయకులు నాగేశ్వరరావు, శ్రీదేవి, బి.సైదులు, పిచ్చమ్మ, హనుమంతరావు, మండవ ఉపేందర్, సుధాకర్, ఆంజనేయులు, శ్రీనివాస్, మోతిలాల్, బుచ్చయ్య, బాలరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల ప్రాంగణాలలో మొక్కలు నాటాలి

- స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లాలోని అర్బన్, రూరల్ ప్రాంతాలలో గల దేవాలయాలలో, దేవాలయ భూములలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సంబంధిత శాఖలు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు.శనివారం జూమ్ మీటింగ్ ద్వారా ఎండోమెంట్, మున్సిపల్ కమిషనర్స్,ఎంపీడీవోలు, ఎంపీఓలు ,సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ జూమ్ ద్వారా మాట్లాడుతూ కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా యాక్షన్‌ప్లాన్ రూపొందించాలన్నారు.దేవాలయాలలో మున్సిపల్ కమిషనర్లు, రూరల్ ప్రాంతాలలో గల దేవాలయాలలో ఎంపీడీవోలు, ఎంపీలు హరితహార కార్యక్రమం నిర్వహించాలన్నారు.ఫారెస్ట్ నర్సరీలో లేదా ప్రయివేట్ నర్సరీలలో పెద్దమొక్కలను దేవాలయాలకు సంబంధించిన భూములలో నాటాలన్నారు. దేవాలయాల ఆవరణలో జమ్మి,రావి,పూల మొక్కలు నాటాలని పేర్కొన్నారు.కచ్చితమైన యాక్షన్‌ప్లాన్‌తో ప్రతిష్టమైన చర్యలు చేపట్టి స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాన్ని పూర్తిచేసి అవార్డులు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.స్వచ్ఛ భారత్ మిషన్ పనుల పర్యవేక్షణకు కేంద్రబృందాలు త్వరలో జిల్లాలో పర్యటన పర్యటించనున్నందున గ్రామపంచాయతీలలో జరిగిన అభివృద్ధి పనులపై ర్యాంకింగ్ ఇవ్వనున్న సందర్భంగా గ్రామ పంచాయతీలలో ప్రతి ఇంటిలో స్వచ్ఛత పారామీటర్ పాటించే విధంగా చూడాలని సెగ్రిగేషన్ షెడ్లలో కంపోస్ట్ తయారీ పనులను పరివేక్షించాలని, గ్రామ పంచాయతీలలో అనువైన స్థలాలలో గోడలకు స్వచ్ఛ సర్వేక్షన్ పెయింటింగులు పని చేపట్టాలన్నారు.డ్రయన్స్ ఎండింగ్ పాయింట్ వద్ద కమ్యూనిటీ సోప్ పీట్లు ఏర్పాటు చేయాలని, మ్యాజిక్ సోపిట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు సంబంధించిన రిజిస్టర్లను పెట్టుకోవాలని,గ్రామాల వారీగా విచారణలో భాగంగా కేంద్ర బృందం అభివృద్ధి పనులకు మార్కులు కేటాయి స్తామని చెప్పారు.అధికారులు, పంచా యతీ కార్యదర్శులు ప్రతి పనిపై దృష్టి సారించాలన్నారు. అలాగే గ్రామాలలో మురుగునీటి నిల్వలు, చెత్త లేకుండా చూడాలని, గ్రామపంచాయతీలలో అన్ని మౌలిక సదుపాయాలతో కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు.నాలుగు నియోజకవర్గాలలో ఈ గోబర్‌గ్యాస్ ద్వారా పాఠశాలలో మధ్యాహ్నభోజన పథకం కోసం చర్యలు తీసుకోవాలని,వీటిని నిర్మాణాలకు తక్షణమే నిధులు మంజూరు చేస్తామని డీఆర్డీఏ పీడీ కిరణ్‌కుమార్‌కు కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు కూడా సూర్యాపేటకు వచ్చేలా అధికారులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సురేష్‌కుమార్, డీపీఓ యాదయ్య, ఎండోమెంట్ కమిషనర్ శ్రీనివాసరావు,మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, డీఎఫ్ఓ సతీష్‌కుమార్, ఎంపీడీవోలు, ఎంపీలు, ఎండోమెంట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



ప్రభుత్వపథకాలను సద్వినియోగం చేసుకోవాలి



- ఎమ్మెల్యే సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులకు, చేతివృత్తుల వారికి అమలు చేస్తున్న వివిధ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, దీంతో ఆర్థికంగా బలపడాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ వ్యవస్థను బలో పేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గొల్ల కురుమల అభివృద్ధి కోసం గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, గొల్ల కురుమల ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, కడియం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడిచెత్తలను వేర్వేరుగా మున్సిపల్ వాహనాలకు అందజేయాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజలు తడి, పొడి చెత్తతో పాటు హానికరమైన చెత్తలను వేర్వేరుగా మున్సిపల్ వాహనాలకు అందజేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు.సుధాకర్ పీవీసీచైర్మెన్ మీలా మహదేవ్ అందించిన చెత్త బుట్టలను శనివారం స్థానిక జాహ్నవి టౌన్‌షిప్‌లో నివసిస్తున్న కుటుంబాలకు తడి, పొడి, హానికరమైన చెత్త లను వేరువేరుగా అందించే విధంగా మూడు బుట్టలను ఆమె పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు. దీని వలన పట్టణం స్వచ్ఛ సూర్యాపేటగా చేసుకున్నామని పేర్కొన్నారు.అదేవిధంగా మున్సిపాలిటీ లో ఇప్పటివరకు మూడు అవార్డులు రావడం జరిగినదని ఈసారి జాతీయస్థాయిలో అవార్డు వచ్చే విధంగా పట్టణ ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. మంత్రి జగదీశ్‌రెడ్డి పట్టణంలో 60 ఏండ్లలో జరగని అభివృద్ధిని కేవలం 9



ఏండ్లలో చేసి చూపించారన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ రామాంజులరెడ్డి, శానిటరి ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,టౌన్‌షిఫ్ అధ్యక్షులు కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం



- కాంగ్రెస్ మండల అధ్యక్షులు వరప్రసాద్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గ్రామపంచాయతీ సిబ్బంది చేపట్టిన ధర్నాకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జీపీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, నాయకులు ఈర్ల సీతారాంరెడ్డి, ఆవుదొడ్డ ధనమూర్తి, బాగ్దాద్, కార్మికులు లింగయ్య, కరీం తదితరులు పాల్గొన్నారు.

మునగాల : రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయితీలలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల బిల్లు కలెక్టర్ల కారోబార్ల సమస్యలు పరిష్కరిం చాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోంపంగు రాధాకృష్ణ కోరారు. శనివారం గ్రామపంచాయతి కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె శిభిరా న్ని సందర్శించి



మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలలకూర స్వరాజ్యం, గ్రామపంచాయతీ జిల్లా ఉపాధ్యక్షులు బండారు గురవమ్మ, రాజేష్, వెంకటేశ్వర్లు, సుందరయ్య, వీరయ్య, వస్రాం, ముత్తయ్య, లక్ష్మణ్ ఉదయమ్మ, రేణుక, నాగేంద్ర, నాగరాజు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి : గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కోరారు. శనివారం మండల కేంద్రంలో ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ మండల కమిటీ , కార్మిక సిబ్బంది ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ మండల నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇరుగు సత్యనారాయణ, సోమపొంగు రామకృష్ణ ,గుండు సురేష్, డేగ అనుమంతు ,నెమ్మది ఉపేందర్ ,హనుమంతు ,భాస్కర్, వెంకటేశ్వర్లు ,పద్మ ,శ్రావణ్, కిరణ్ ,మట్టపల్లి వీరబాబు, ప్రసాద్, రాములు, చంద్రావు ,ఉపేందర్ ,నరసయ్య, వెంకటేశ్వర్లు ,ఎర్రయ్య, తమలపాకుల విజయ్ ,నాగరాజు, సతీషు, తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం మండల అధ్యక్షులు కట్టెకోల శీను అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద గత మూడు రోజులుగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై చేస్తున్న దీక్షను ఆయన ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌టౌన్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు దీక్ష చేపట్టిన పంచాయతీ



కార్మికులకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు వెంకన్న, వెంకటేశ్వర్లు, హుస్సేన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు .

సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు అండగా ఉంటాం



- డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్

నవతెలంగాణ-కోదాడరూరల్

పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు పూర్తిగా అండదండగా ఉంటామని సమ్మె విజయవంతానికి తమ వంతు కృషి చేస్తామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ అన్నారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలోని మండల పరిషత్ భవనం ముందు గ్రామపంచాయతీ వర్కర్లు నిరవధిక దీక్ష కు డివైఎఫ్ఐ నాయకులు మద్దతు తెలియజేసి మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, వారికి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, ప్రతి ఆదివారానికి సెలవు దినం ప్రకటించాలని, పండగలకు ,జాతీయ పండుగలకు సెలవులు ఇవ్వాలని, 11వ పిఆర్సి ప్రకారం ప్రతి కార్మికులకు 25 వేల రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి కేశగానీ భద్రయ్య, అంజి, నాగేశ్వరరావు, గ్రామపంచాయతీ సిబ్బంది చిమట నాగరాజు, ఖమ్మంపాటి మధుసూదన్, శ్రీకాంత్, తిరపయ్య, గురవయ్య, సక్కుబాయమ్మ, సురేష్ ,శ్రీను, భాష, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ రాజకీయ ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలి

అర్వపల్లి :హైదరాబాద్‌లో జరిగే బీసీ రాజకీయ ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ కోరారు. శనివారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్లీనరీకి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత రామలింగయ్య ఎంపీటీసీ కునుకు పద్మ శ్రీనివాస్, ఉపసర్పంచ్ పులిచెర్ల ప్రభాకర్, గ్రామ అధ్యక్షులు కడారి నరేష్, మామిడాల రాజలింగం, తాళ్లపల్లి లింగయ్య, టిల్లు, తరుణ్‌యాదవ్, మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.



యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

- అడ్డుకున్న వారిపై అక్రమ కేసులు
- బీఎస్పీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాంబాబు

నవతెలంగాణ-నాగారం



నాగారం మండల పరిధిలోని పేరబోయినగూడెం బీక్కేరు వాగు నుండి అధికార పార్టీ ఆధ్వర్యంలో యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్నారని బహుజన సమాజ్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాంబాబు అన్నారు. శనివారం పేరబోయిన గూడెంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. మండలంలోని పేరబోయినగూడెం నుండి వందలాది లారీల ద్వారా ఇసుక రవాణా చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎలాంటి పర్మిషన్స్ లేకుండా పేరబోయినగూడెంలో ఇసుకను మొత్తం తరలించి నేలను మాత్రం మిగిల్చారు. పేరబోయినగూడెం నుండి మొదలైన అక్రమ ఇసుక రవాణా వర్ధమాన కోట దాకా చేరుకున్నది. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న ప్రజల పైన కేసులు పెట్టి పోలీసులు నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. వందలాది లారీలు ద్వారా ఇసుక రవాణా చేయడం వల్ల పేర బోయినగూడెం రోడ్డు అంతా అస్తవ్యస్తంగా మారాయని తెలిపారు. బిక్కెరు వాగులో నీరు నిలవలేక పోవడం వలన బోర్లు ఎండిపోయి పంటల పండక వ్యవసాయ భూములు బీడు భూములుగా మారే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ ఇసుక రవాణాను ఆపాలని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నా అన్నారు. తక్షణమే అక్రమ ఇసుక రవాణా ఆపకపోతే నాగారం మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలతో ఉవ్వెత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

ఆత్మకూరుఎస్ ఎస్సైగా వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)



ఆత్మకూరు ఎస్ మండల నూతన ఎస్సైగా వెంకట్‌రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు.ఏడాదిన్నర కాలంగా మండల ఎస్ఐ గా పనిచేస్తున్న ఎస్సై యాదవెందర్‌రెడ్డి సూర్యాపేట జిల్లా సీపీఐ కార్యాలయానికి బదిలీ అయ్యారు.జిల్లా ఎస్పీ చేసిన సాధారణ బదిలీల భాగంగా హుజూర్‌నగర్‌లో పనిచేస్తున్న ఎస్సై వెంకట్‌రెడ్డి బదిలీపై ఆత్మకూరుఎస్‌కు వచ్చారు.

పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షునిగా ఇందూరు సాగర్ ఎన్నిక

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర 8వ మహాసభలు ఈనెల 4,5వ తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు పట్టణంలో జరిగాయి.ఈ మహాసభలలో సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ (ఎస్) బొప్పారం గ్రామానికి చెందిన ఇందూరుసాగర్ పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా సాగర్ శనివారం మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు.



మిద్దె తోటల పెంపకంతోనే ఆరోగ్యం

నవతెలంగాణ-మునగాల

మిద్దె తోటల పెంపకంతోనే ఆరోగ్యం లభిస్తుందని ప్రముఖ మిద్దె తోటల పెంపకం రూపకర్త తుమ్మేటి రఘుమోత్తమరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఆకుపాములలో అగ్రి నెక్స్ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మిద్దె తోటల పెంపకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూరగాయల పెంపకంలో రోజురోజుకీ రసాయనాలను అధికంగా వినియోగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో రకరకాల జ బ్బులు వ్యాప్తి చెందుతున్నాయని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో తక్కువ ఖర్చుతో మిద్దెపై మడులను చేసుకోవాలని, పని కిరాని ప్లాస్టిక్ డబ్బాలలో మట్టిని నింపి కూరగాయలు పండించుకోవాలన్నారు. మిద్ద తోటలకు కావలసిన మట్టి, సేంద్రి య ఎరువులు, విత్తనాలు, చీడపీడల నివారణ వంటి పద్ధతులు ఆకుకూరల ప్రాధాన్యత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్రీ నెక్స్ మేనేజింగ్ డైరెక్టర్ సురేష్, వి. శ్రాంత, వ్యవసాయ సహాయ సంచాలకులు నరసింహారావు, కుటుంబ మాధవి, మాజీ సింగిల్ విండో చైర్మన్ వందిరి నాగిరెడ్డి, పలువురు రైతులు, మహిళలు పాల్గొన్నారు.



విభజన హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విభజన సమయంలో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను ప్రధాని మోడీ అమలు చేయలేదని, ఆయనకు రాష్ట్రంలో పర్యటించే హక్కు లేదని ప్రధాని మోడీ పర్యటనకు నిరసనగా స్థానిక ఇందిరా సెంటర్లో సీపీఐ ఆధ్వర్యంలో నల్ల కండవాలు బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోడీ దేశంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధికి సమంగా నిధులు వెచ్చించాల్సి ఉండగా తెలంగాణ విషయంలో అందుకు భిన్నంగా కక్షపూరితంగా అభివృద్ధికి నిధులు కేటాయించడం లేదన్నారు. మతతత్వ బీజేపీకి దేశాన్ని పరిపాలించే హక్కు లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, నాయకులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, గుండు వెంకటేశ్వర్లు, జడ శ్రీనివాస్, ఎల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, బాదే నరసయ్య, వెంకట్‌రెడ్డి, ఇందిరాల వెంకటేశ్వర్లు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ కలిగిన వారికి ఇంటి స్థలాలు కేటాయించాలి

నవతెలంగాణ-ఆలేరురూరల్

గతంలో పంపిణీ చేసిన లబ్దిదారులకు ఇంటి కొరకు సర్టిఫికెట్ కలిగి ఉన్న వారికి ఇంటి స్థలాలను కేటాయించాలని, వాటిలో మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దూపటివెంకటేశ్ కోరారు.శనివారం మండలంలోని గొలనుకొండ గ్రామంలో ప్లాట్ల సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.సర్టిఫికెట్లు కలిగి ఉన్నవారికి ప్లాట్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్లాట్ల సాధన కమిటీ కన్వీనర్ తీగల వెంకటేష్,గ్రామ శాఖ కార్యదర్శి సంఘిరాజు, మాజీ మండల కమిటీ సభ్యులు మధ్యపోయిన ఉప్పలయ్య, నాయకులు సుధాకర్, నర్సింహ, అయోధ్య తీగల లక్ష్మి చంద్రయ్యనర్సయ్య, నర్సింహ,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్,బీజేపీలకు చెందిన 80 మంది కార్యకర్తలు భువనగిరి ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై మండల అధ్యక్షులు జనగాం పాండు , మాజీ పాల సంఘం అధ్యక్షులు చిన్ననర్సింహ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఎమ్మెల్యే వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో పిన్నం సీతయ్య, పిన్నెం గణేష, జిన్న రమేష్ , కుచ్చుల స్వామి, పిన్నెం కనకరాజు, పాముల బిక్షపతి, అన్నెపు ఎల్లయ్య, అన్నెపు నందు, బోనాలబాలు ఉన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండలఅధ్యక్షులు కొలుపుల అమరేందర్, గ్రంథాలయ చైర్మెన్ జిల్లా అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి,నరాల వెంకటస్వామి,బస్వాపురం పాలసంఘం అధ్యక్షులు కస్తూరి పాండు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకుండా పర్యటించడం సిగ్గుచేటు

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-భువనగిరి



తెలంగాణ రాష్ట్ర విభజన చట్టం హామీలను అమలుచేయకుండా కేంద్రప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, విభజన హామీలు అమలు చేయకుండా ఏ మొహం పెట్టుకొని ప్రధాని మోడీ తెలంగాణకు వచ్చారని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు,మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటనను నిరసిస్తూ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణకు బయ్యారం ఉక్కు పరిశ్రమ, ఖాజీపేట రైల్వే కోచ్‌ఫ్యాక్టరీ, మెడికల్ కాలేజీలు, ఐఐటీ, ఐఐఎం, త్రిపుల్ ఐటీ, గిరిజన, మైనింగ్ యూనివర్సిటీలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 9ఏండ్లు గడుస్తున్నా ఇప్పటివరకు ఇవ్వకుండా మోసం చేస్తుందని మండిపడ్డారు.మోడీ ప్రభుత్వం రాష్ట్రాల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య చిచ్చుపెట్టి రాజకీయాలు చేస్తోందని విమర్శించారు.నిరుద్యోగ యువతకు ఉపాధిఅవకాశాలు కల్పించకుండా యువతను మోసం చేసిందన్నారు.బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలు రోజు రోజుకు పెరుగుతూ వస్తున్నాయని ఇప్పటికైనా విభజన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు భర్తీ చేయకుండా, ప్రజల సమస్యలు పరిష్కారం చేయకుండా ఓట్ల కోసం ఆయా రాష్ట్రాలు తిరుగుతూ మోడీ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.ప్రభుత్వరంగ సంస్థలను బలోపేతం చేయకుండా కార్పొరేట్ యాజమాన్యాలతో కొమ్ముగాస్తూ నిర్వీర్యం చేస్తూ ఉన్న ఉద్యోగాలను ఊడగొడుతుందని విమర్శించారు.ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఆందోళనా కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సహకరించడంలో విఫలమైందని విమర్శించారు.బీజేపీ మత రాజకీయాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఎయిమ్స్‌లో అన్ని రకాల వైద్యం అందించాలని, ఎయిమ్స్ జిల్లాలో ఉండడం వల్ల మూడు జిల్లాలకు ఉపయోగం ఉంటుందన్నారు.అక్కడ మాత్రం సరైన వైద్యం అందడం లేదని, ఏయిమ్స్‌కు అధిక నిధులు కేటాయించి, మెరుగైన వైద్యం అందించాలని, వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. జిల్లాలో రైల్వేస్టేషన్‌ను ఆధునీకరణ చేసి అన్ని రకాల రైళ్లను నిలపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగ నర్సింహులు, మాటూరి బాలరాజుగౌడ్, కల్లూరి మల్లేశం, దాసరిపాండు,జిల్లా కమిటీ సభ్యులు,మండల కార్యదర్శులు సిర్పంగి స్వామి, దయ్యాల నర్సింహ, బొల్లుయాదగిరి, మద్దెల రాజయ్య, మాయకృష్ణ, జెల్లల పెంటయ్య, బబ్బూరి పోశెట్టి, గంగాదేవి సైదులు, ఎండి పాషా బొడ్డుపల్లి వెంకటేష్, గడ్డం వెంకటేష్, ఎంఎ ఇక్బాల్, బోలగాని జయరాములు, మద్దెపురం రాజు పాల్గొన్నారు.



10న కలెక్టరేట్ వద్ద గీత కార్మికుల ధర్నా

- కల్లుగీత కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు రాగీరు కిష్టయ్య

నవతెలంగాణ-చౌటుప్పల్

కల్లు గీత కార్మికులు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం ఈ నెల 10న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కల్లు గీత కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు రాగీరు కిష్టయ్య పిలుపునిచ్చారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని కందల రంగారెడ్డి స్మారక భవనంలో అంతటి అశోక్ అధ్యక్షతన మండలకమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిష్టయ్య మాట్లాడుతూ సభ్యత్వం ఉన్న ప్రతి గీత కార్మికునికి మోటార్ బైక్‌లు, సేఫ్టీ మోకులు అందించాలని డిమాండ్‌చేశారు. బీసీ కులవృత్తిదారులకు ప్రభుత్వం ఇస్తామన్న లక్ష రూపాయల ఆర్థికసాయం గీత కార్మికులకు వర్తింప చేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘం మండల అధ్యక్షులు మారగోని అశోక్‌గౌడ్, చింతకింది అంజయ్యగౌడ్, బొంగు నర్సింహా, చీకూరి ఈదయ్యగౌడ్, గోపి అయిలయ్య, బుయ్య సత్యనారాయణ, బైరు యాదయ్య బాలగోని అంజయ్య, ఉయ్యాల రాములు, ముద్దం శంకరయ్య, మొగుదాల రాములు, అంజయ్య పాల్గొన్నారు.



నియోజకవర్గ సమస్యల పరిష్కారాన్ని కృషి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నియోజకవర్గకేంద్రంలోని, క్యాంపు కార్యాలయం ఆవరణలో ప్రతి శనివారం నిర్వహిస్తున్నప్రజా దర్బారుతో నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేం దర్‌రెడ్డి అన్నారు.ఆలేర్ పట్టణంలో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజలనుండి వినతులు స్వీకరించారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య ,మార్కెట్ డైరెక్టర్లు పత్తి వెంకటేష్, కుండ సంపత్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు సారాబు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఆలేరు కనకదుర్గమ్మ ఆలయంలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు.ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, నేషనల్ కమిటీ జనరల్ సెక్రెటరీ, మాజీ టూరిజం శాఖ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలవాలని కనకదుర్గ అమ్మవారికి ముడుపు కట్టారు.ఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మెన్ డాక్టర్ వంగపల్లి అంజయ్యస్వామి, సిహెచ్ నాగయ్య, ఐతే వెంకటేష్, సముద్రాల రవి, పొద్దుటూరి రమేష్, సముద్రాల వేణు, బచ్చు మణికంఠ, సంతోష్, ఎర్రం బాలచందర్ పాల్గొన్నారు.

స్కూల్ స్వీపర్స్ కనీస వేతనం రూ.27 వేలివ్వాలి

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

స్కూల్ స్వీపర్స్ కనీస వేతనం రూ.27 వేలివ్వాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. జెడ్పీ కార్యాలయం ముందు నిరవధిక సమ్మెలో బాగంగా ఏడవ రోజు స్కూల్ స్వీపర్స్ చొక్కాలను విప్పి వినూత్న రీతిలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ స్వీపర్స్‌కు నెలకు ఇస్తున్న రూ.1623 దేనికీ సరిపోవని,పెరిగిన ధరలకనుగుణంగా వారికి నెలకు రూ.27 వేలివ్వాలని కోరారు.పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ స్వీపర్స్(సీఐటీయూ) సంఘం జిల్లా అధ్యక్షులు గాదె చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి వడ్డేమాను నర్సింహ, ఉపాధ్యక్షులు బైరు జంగయ్య, సహాయకార్యదర్శి ఐ.వెంకటేష్, కోశాధికారి తుమూకుంట రమేష్, కార్యవర్గ సభ్యులు బాలమని, తడక భిక్షపతి, మల్లెల స్వామి, వి.భిక్షపతి పాల్గొన్నారు.

స్వార్థ ప్రయోజనాల కోసమే పాల్వాయి స్రవంతి ఆరోపణలు

నవతెలంగాణ-చౌటుప్పల్

రెండు రోజులుగా మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతి గాంధీభవన్‌లో హంగామా చేస్తూ తన స్వార్థ ప్రయోజనాల కోసమే నిఖార్సయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కోవర్టులని అసత్య ప్రచారాలు చేస్తూ నిందలు వేస్తున్నారని బ్లాక్, మండల, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్‌లు తెలిపారు.శనివారం చౌటుప్పల్ మున్సిపల్‌కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో వారు విలేకర్లతో మాట్లాడారు.కోవర్టులెవరో క్షేత్రస్థాయిలో స్రవంతి వస్తే తెలుస్తుందన్నారు.మునుగోడు ఉపఎన్నికల్లో స్రవంతికి టిక్కెట్ ఇస్తే రాత్రింభవళ్లు పార్టీ గెలుపు కోసం కష్టపడిన కార్యకర్తలకు పదవులిస్తే ఆమె ఓర్వలేకపోతున్నారని తెలిపారు.ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు ఉపఎన్నిక తర్వాత బాధ్యతలు చేపట్టిన టీపీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి నిరంతరం పార్టీ కోసం శ్రమిస్తున్నారని తెలిపారు. కృష్ణారెడ్డికి వస్తున్న ప్రజా ఆదరణను చూసి స్రవంతి ఓర్వలేక అక్కసుతో గాంధీ భవన్‌లో హడావిడి చేస్తున్నారని విమర్శించారు.ఆమె పద్ధతి మార్చుకోకపోతే మునుగోడు నియోజకవర్గంలో కార్యకర్తలు, ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో నారాయణపురం మండల అధ్యక్షులు ఏపూరి సతీశ్, నాయకులు జీంద్రు అంజిరెడ్డి, లగ్గోని వెంకటేశ్‌గౌడ్, బత్తుల శ్రీహరి, లింగారెడ్డి, కేతరాజు అచ్చయ్య గూడూరు వెంకటరెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డి, ఊదరి నర్సింహ, శ్రీనివాస్, ఎమ్.ఎ.ఖయ్యుమ్, బండమీది వెంకటేశ్ పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొలను శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం పట్టణకేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న మూడోరోజు కొనసాగింది. ఈ సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీల్లో 50వేల మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. తెల్లవారకముందే గ్రామాల్లో రోడ్లు, వీధుల వెంట పేరుకుపోయిన చెత్తాచెదారం శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాలు కాపాడుతున్నారన్నారు. తెలంగాణ వస్తే బతుకులు మారుతాయని కళలు కన్న కార్మికుల ఆశలు అడియాసలయ్యాయన్నారు. ఈ సమ్మెలో కార్మిక నాయకులు బూతం నర్సింహా, రాసాల యాదయ్య, కొయ్యలగూడెం బిక్షం, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

రామన్నపేట: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికుల సమ్మెకు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బందెల భిక్షం సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని వీధులను పరిశుభ్రపరుస్తూ వివిధ రకాల వైరస్ లు వ్యాప్తి చెందకుండా చేస్తూ ప్రజారోగ్యాన్ని కాపాడే మురికి పనులు చేసే చిన్న ఉద్యోగులం, కార్మికులం మా కష్టాలు బాధలు ప్రభుత్వం పట్టకుండా వ్యవహరించడం బాధాకరమని తన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించేదాకా సమ్మె విరమించేది లేదని



భువనగిరిలో...

హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది మండల కార్యదర్శి నకిరేకంటి రాము, మండల నాయకులు శుభకోటి శ్రీనివాస్‌చారి, జింక లింగయ్య, బొడ్డు సాలయ్య, గాదె ఎల్లయ్య,దండిగా సైదులు, ఎండి బాబు, పాలెం స్వామి, తుంగ యాదగిరి, మెండే లావణ్య, కోయగూరి ఆంజనేయులు, ముత్యాల సాయిలు, బొడ్డు రమేష్, అంబేద్కర్, కాడే యాదమ్మ, మంచాల రేణుక, కడారి భాగ్య, లక్ష్మమ్మ, నల్ల సుగుణమ్మ, బూడిది మారయ్య తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : గ్రామపంచాయతీ కార్మికులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత మూడు రోజుల నుండి భువనగిరి ఎంపీడీవో ఆఫీస్ ముందు



చౌటుప్పల్‌లో...



రామన్నపేటలో...

జరుగుతున్న సమ్మె శిబిరాన్ని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్‌రెడ్డి సందర్శించి, మద్దతు తెలిపి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన గ్రామపంచాయతీ ఉద్యోగ జేఏసీ జిల్లా చైర్మెన్ దాసరి పాండుతో కలిసి మాట్లాడారు.గ్రామపంచాయతీ కార్మికులు ఏండ్ల తరబడిగా గ్రామాల్లో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ శుభ్రం చేస్తున్నారని, కరోనా సమయంలో కరోనా ప్రాణాలు లెక్కచేయకుండా పనిచేశారని సీఎం కేసీఆర్ గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించడంలో ఎందుకు ఆలోచన రావట్లేదని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తంగేళ్ళపల్లి రవికుమార్, కుక్కాదువ సోమయ్య, ఆదినారాయణ, మండల అధ్యక్షులు ఎల్లాంలజంగయ్యయాదవ్, కోటస్వామి, అనాజిపురం ఉపసర్పంచ్ మైలారం వెంకటేశం, శ్రీరామ్ బాలకృష్ణ, అనంతారం ఉపసర్పంచ్ వెంకటేశం, నాయకులు బొల్లెపల్లి స్వామి, నందనం ఎంపీటీసీ మట్ట శంకర్‌బాబు పారిజాత, బెల్లెపల్లి సామి , రెడ్డబోయిన ఐలయ్య, స్వామి, సుర్పంగ మహేందర్, సుర్పంగ కుమార్, మచ్చ ఎల్లేష్, కోటేశ్, కోట ఐలయ్య, నిమ్మల శ్రీను, ఆంజనేయులు, బోయ పోశయ్య, కాశపాక బుజ్జమ్మ కొంగల రేణుక, లక్ష్మి, దేవమ్మ, ఉప్పలయ్య , చిట్యాల ఉప్పలయ్య, లక్ష్మమ్మలు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రిని నర్సయ్య,హరిశంకర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జి,కేంద్ర మాజీ మంత్రి, ప్రకాశ్ జవదేకర్ ని భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ , మునగోడు మాజీ శాసనసభ సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో కలిసి, బి.జె.పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరిశంకర్ గౌడ్ శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రాష్ట్రంలో రైల్వే సమగ్ర అభివృద్ధి గురించి చర్చించారు. కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించాగ, కృతజ్ఞతలు తెలిపారు.



గుజ్జ ఎంపీటీసీ మృతి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని గుజ్జ గ్రామానికి చెందిన ఎంపీటీసీ(సీపీఐ(ఎం) దోడ వినోద్‌రెడ్డి (56) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు.వినోద్‌రెడ్డి కొంతకాలంగా బ్లడ్ క్యాన్సర్,షుగర్ వ్యాధులతో బాధపడుతూ శనివారం తన స్వగృహంలో తుది శ్వాస విడిచారు.ఆయన మృతదేహంపై సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం,యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసచారి,మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి,గ్రామ శాఖ కార్యదర్శి చాడనర్సింహ ఎర్రజెండా కప్పి పూలమాలలేసి నివాళు లర్పించారు.వినోద్‌రెడ్డికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.ఆయన అంత్యక్రియలు నేడు గుజ్జలో జరగనున్నాయి.ఈ కార్యకమంలో అయితరాజు గాలయ్య,శివశట్టి లాలయ్య,గంగదేవీ భిక్షపతి, పడ్సన బోయిన మల్లేశం, పర్సనబోయిన అశోక్,సర్పంచ్ మైలా యాదవరెడ్డి,కాంగ్రెస్ నాయకులు కుక్కుడాల సత్తిరెడ్డి,ఎర్రవెంకటేశం, కే.మల్లికార్జున్, నారా యణపురం ఎంపీటీసీ బచ్చనకొన్ని గాలయ్య, సర్వేలు ఎంపీటీసీలు ఈసం యాదయ్య, నర్రి నర్సింహ, చిమిరాల సర్పంచ్ దోనూరు జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలకు ప్రాధాన్యత కల్పిస్తున్న సీఎం కేసీఆర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక, ముఖ్యమంత్రి కేసీఆర్ క్రీడలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు.నియోజకవర్గకేంద్రంలో శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, ఉమ్మడి నల్లగొండ జిల్లా సబ్ జూనియర్ బాలికల ఫుట్‌బాల్ ఫైనల్లో ఎన్నికైన జట్టుకు ఆటదుస్తులు పంపిణీ చేశారు.ఆట దుస్తులను ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య ప్రదానం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని, క్రీడాకారులకు ఉద్యోగాలలో రెండు శాతం ఉద్యోగ అవకాశం కల్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు, వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్య, గడసంతల మధుసూదన్, అంబటి రేణుక, ఫుట్బాల్ కోచ్ మద్ది కర్ణాకర్, పీటి పండు, రవి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, యాదాద్రి భువనగిరి జిల్లాగ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, మాజీపట్టణ అధ్యక్షులుమొరిగాడి వెంకటేష్‌గౌడ్, కౌన్సిలర్ బేతి రాములు,గుండ్లగూడెం సర్పంచ్ యేసురెడ్డి,మహేందర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు పత్తి వెంకటేష్, కుండే సంపత్, దాసి.సంతోష్, పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



ప్రధాని తెలంగాణలో పర్యటించడం సిగ్గుచేటు

నవతెలంగాణ-బీబీనగర్

విభజన హామీలు అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో ప్రధాని మోడీ పర్యటించడం సిగ్గుచేటని డీవైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు మంద కిరణ్ అన్నారు, శనివారం మండలకేంద్రంలో బ్రాహ్మణపల్లి కూడలి వద్ద నరేంద్రమోడీ దిష్టిబొమ్మను ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. విశాఖ పరిశ్రమను అభివృద్ధి చేస్తామని, కాజీపేట రైల్వే పరిశ్రమకు అధిక నిధులు కేటాయిస్తామని చెప్పి ఒక హామీ కూడా అమలు చేయకుండా పర్యటన ఏంటని ప్రశ్నించారు. ఇకనైనా విభజన హామీలు అమలు చేసి తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్లాంల సత్యనారాయణ, వ్యవసాయకార్మిక మండల అధ్యక్షుడు బండారు శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గాడి శ్రీనివాస్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

రేపు ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-వలిగొండ

కల్లు గీత కార్మికులెదుర్కుంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10 కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర నాయకులు మద్దెల రాజయ్యగౌడ్ కోరారు.శనివారం మండల కమిటీ సమావేశం గాజుల ఆంజనేయులుగౌడ్ అధ్యక్షతన మార్కెట్ యార్డులో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఉపఎన్నికల్లో మంత్రి కేటీఆర్ గౌడ ఆత్మీయ సమ్మేళనంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. గీత కార్మికులందరికీ సేఫ్టీ మోకులు ఉచితంగా ఇవ్వాలని కోరారు. ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, గీతన్న బీమా



కార్మికులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.రూ.10లక్షలకు ఎక్స్‌గ్రేషియా పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పబ్బతి మల్లేశంగౌడ్, కోశాధికారి పలుసం స్వామిగౌడ్, శంకరయ్యగౌడ్, పెద్దలుగౌడ్, శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

మచ్చ మల్లేశ్‌గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కవర్లు పంపిణీ

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని ప్యారవరం గ్రామంలో మచ్చ మల్లేష్ గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ మచ్చ అరవింద్ గౌడ్ ప్యారారం గ్రామపంచాయతీ పరిధిలోని గద్దారాల తండా, గ్రామాల్లో సుమారు 2500 వాన కవర్లను విద్యార్థులకు, రైతులకు, రోజువారి కూలీలకు వాన కవర్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం పేద ప్రజలకు పేద విద్యార్థులకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఫౌండేషన్ స్థాపించినట్లుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ లింగా నాయక్, నర్సింహనాయక్, తరిగోపుల రాజు, మచ్చ కరుణాకర్ గౌడ్, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని గొలనుకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు 100 మంది పార్టీకి రాజీనామా చేసి కొమ్మరాజుల అశోక్ ఆధ్వర్యంలో డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మహేం దర్‌రెడ్డి మాట్లాడుతూ ఆలేరు అంటేనే బీఆర్ఎస్ కంచుకోటగా మారుతుందన్నారు.ఈ మధ్యలో ఆలేరు నియోజకవర్గంలో వివిధ గ్రామాల నుండి అనేక మంది యువత పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఇంకా ముందు చాలామంది చేరుతారని సూచించారు.పార్టీలో చేరిన వారిలో నాగరాజు, ప్రశాంతు, మధు, ప్రసాద్, హరి,సందీప్,శ్యామ్, రజనీ కాంత్,చందు,నాగరాజు, మణికంఠ ,శ్రీధర్, కర్నాకర్, కార్తీక్, తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, మండలఅధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు బాకీ శ్రీను, పీఏసీఎస్ డైరెక్టర్ మరిపెల్లి భిక్షపతి పాల్గొన్నారు.

గోరింటాకు మహోత్సవం

భువనగిరి : ఆషాడమాసాన్ని పురస్కరించుకొని స్థానిక సాధన హైస్కూల్‌లో గోరింటాకు ఉత్సవం విద్యార్థులు శనివారం ఘనంగా నిర్వహించు కున్నారు.విద్యార్థులు ఒకరికి ఒకరు గోరింటాకు పెట్టుకొని ఎర్రగా పండిన చేతులతో అందర్ని అలరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జిట్ట సంగీత,పాఠశాల కరస్పాండెంట్ జిట్ట ధనాప్‌రెడ్డి, డైరెక్టర్స్ వెంకటరెడ్డి, రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మూడోరోజూ జీపీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-మోటకొండూర్

తమ సమస్యలను పరిష్కరించాలని జీపీ కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శనివారంతో మూడోరోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల కన్వీనర్ గోసాంగి పరమేశ్వర్, బుగ్గశ్రీశైలం, బోగారం వీరస్వామి, బొట్ల గణేష్,ఆడేపు స్వామి, మైసయ్య, భాష, లక్ష్మీ, నర్సయ, రోశయ్య, వెంకటేశ్వర్లు,రవి,అశోక్,నర్సింహులు,భిక్షపతి,అరుణ, లలిత, చంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె మూడోరోజుకు చేరుకుంది.సమ్మెకు సీపీఐ జిల్లా నాయకులు చెక్క వెంకటేశ్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తెడ్డు ఆంజనేయులు, చౌడబోయిన పరుశరాములు, జేఏసీ మండల అధ్యక్షుడు గ్యాదపాక రమేష్, ప్రవీణ్,నర్సింహ, మహేష్,ప్రతాపరెడ్డి,రమేష్, బాబు,జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

వలిగొండరూరల్ : గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని వారి సమ్మె విరమణకు ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు మల్లేశం డిమాండ్ చేశారు. శనివారం నాడు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణకార్మిక సంఘం మండల కార్యదర్శి సింగారపు వెంకటేశం, మండల కోశాధికారి చేకూరి నగేష్, పట్టణ అధ్యక్షులు కుమార్, పట్టణ కార్యదర్శి పోలేపాక శంకర్, గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీ యూనియన్ నాయకులు ఎడవెల్లి ఎల్లమయ్య, వడ్డబోయిన వెంకటేష్, కొండే నర్సింహ, కందుల లింగస్వామి, సూరారం మధు, అంజయ్య, లలిత, వసంత, శ్రీనివాస్, యాదయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు: మండలకేంద్రంలో తమ హక్కుల సాధన కోసం సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులకు చౌళ్లరామారం సర్పంచ్ నిమ్మనగోటిజోజి, లక్ష్మీదేవికాల్వ సర్పంచ్ నారగోని అంజయ్యగౌడ్ మద్దతు తెలిపారు. కార్మికులకు చౌల్లరామారం సర్పంచ్ నిమ్మనగోటి జోజి రూ.8 వేలు,లక్ష్మీదేవికాల్వ సర్పంచ్ నారగోని అంజయ్యగౌడ్ రూ.5 వేలు విరాళంగా అందజేశారు.కార్మికుల సమ్మె కు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ గూడెపు పాండు, లక్ష్మీదేవికాల్వ ఉపసర్పంచ్ కన్నెబోయిన గంగరాజు, బోడ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


నూతనకల్‌లో...

రాజపేట: ఎంపీడీఓ కార్యాలయం వద్ద జీపీ కార్మికులు చేపట్టిన సమ్మెకు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బోడ ఉదయభాగ్య సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మొర్రి యాకయ్య, గడ్డం వెంకటేశం ,యాదగిరి, మల్లయ్య, పూలమ్మ, మీనమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 20 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మూడో రోజుకు చేరుకుంది.సమ్మె శిబిరాన్ని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బండారు శ్రీరాములు సమ్మెలో పాల్గొని కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, టంటం వెంకటేష్, ఎల్లంల సత్యనారాయణ, గడ్డం ఈశ్వర్, పొట్ట యాదమ్మ, బండి మల్లేష్, సిల్వర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికుల సమ్మెకు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకరెడ్డి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తుల సోమయ్య,బత్తుల తిరుమలేశు ,పోయిలపాక శ్రీను, ఉప్పునూతల రమేశ్, పంతంవెంకన్న, బత్తులవెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి జిల్లాకేంద్రంలోని రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన భువనగిరి పెద్ద చెరువు వద్ద ఉన్న ఈదమ్మ అమ్మవారి దేవాలయంలో కళ్యాణం సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్‌రెడ్డి వేర్వేరుగా దేవాలయం వద్దకు వచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు శనివారం నిర్వహించారు.టీపీసీసీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, కౌన్సిలర్ శ్రీవాణి లు ఆర్బీనగర్‌లోని తమ ఇంటి వద్ద నుండి ప్రత్యేక ఊరేగింపు నిర్వహించారు. నిర్వాహకులు చల్ల గురుకుల రఘుబాబు, ముదిగొండ వెంకటేష్ ,రత్నాపురం బలరాం, రత్నాపురం శ్రీశైలం మైలారంలింగం , రత్నాపురం కృష్ణ, నీలం పెంటయ్య కల్యాణంలో అమ్మవారికి వస్త్రాలు, బియ్యం సమర్పించారు. బైండ్ల వారు అమ్మవారికి పటం వేసి చాకలి కులదైవం ఈదమ్మ తల్లి కథ చెప్పి గావు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ ప్రజాప్రతినిధులు గుర్రాల శ్రీనివాస్, రచ్చ శ్రీనివాస్, ముదిగొండ మహేష్ గారు, నీలం లక్ష్మీనారాయణ, నీలం రమేష్, బండారి శంకర్, సిరిపురం సత్తయ్య, నాయిని శ్రీనివాస్, ముదిగొండ గణేష్ , ముదిగొండ శివప్రసాద్, ప్రవీణ్, మురళి, మురళి, కుంచం విజయ్ పాల్గొన్నారు.

దేదీప్య హైస్కూల్‌లో ఫ్రూట్ డే

నవతెలంగాణ-భువనగిరి

స్థానిక దేదీప్య పాఠశాలలో 1వ, 2 వ తరగతి విద్యార్థులు ఫ్రూట్స్ డే పురస్కరించుకొని పలు రకాల పండ్లను ప్రదర్శించారు. పండ్ల యొక్క ప్రయోజనాల గురించి వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వివరించారు . ఇలాంటి ప్రోగ్రామ్స్ పెట్టడం ద్వారా పాఠశాల పైన ఆసక్తి , వివిధ విషయాలపై అవగాహన పిల్లలకు వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ టి.శేషగిరిరావు, డైరెక్టర్ రంగారావు, ఉపాధ్యాయులు రూప, రమ్య, జ్యోతి, శంకర్, వీరు, కుల్సుమ్, కరుణ, రిజవాన విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని తూముకుంట గ్రామానికి చెందిన పులి భిక్షపతికి మంజూరైన రూ.42500 సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆలేరు ఎమ్మెల్యే గొంగిడిసునీత మహేందర్‌రెడ్డి సహకారంతో లబ్దిదారునికి శనివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి నిరుగొండ రమేశ్‌గౌడ్,తూముకుంట గ్రామశాఖఅధ్యక్షుడు నిరుగొండ రాజుగౌడ్,మేకలరాజబాబు,మేకలనర్సింహులు, నిరుగొండ నర్సింహులు, బాదని నాగరాజు, షేక్ అజ్గర్, పంశురాం,పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

పట్టణ కేంద్రానికి చెందిన పుల్లంగారి లక్ష్మీనర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది.వారి కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ ప్రొప్రైటర్ కేదారిగౌడ్ 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో హైమద్, హరిబాబు, ఆంజనేయులు, నగేష్ , రాములు, కనకయ్య, నాని, లక్ష్మణ్ ,అవినాష్ ,ప్రశాంత్, కరుణాకర్, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా మండలంలోనిరఘునాథపురం గ్రామంలో పేదింటి అమ్మాయి సింధుఇటీవల అనారోగ్యానికి గురైంది.ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి చొరవతో హార్ట్ సర్జరీ విజయవంతంగా జరిగి ఇంటికి క్షేమంగా రావడం జరిగింది.ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్‌గౌడ్ వారి కుటుంబానికి మెడిసిన్ ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.



కాంగ్రెస్ వైపు తుంగతుర్తి ప్రజల చూపు

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు త్వరలో జరగనున్న ఎన్నికల్లో మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ అన్నారు.శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండుసార్లు బీఆర్ఎస్‌ను గెలిపించినా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరగకపోగా ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తున్నారని తెలిపారు.నియోజకవర్గంలో ఇప్పటివరకు కోట్ల రూపాయలు ఖర్చు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న అధికార పార్టీ నాయకులు అభివృద్ధి ఎక్కడ చేశారో ప్రజలకు వివరించాలని కోరారు.తిరుమలగిరి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల 100 పడకల ఆసుపత్రి ప్రభుత్వ కళాశాలతో పాటు మున్సిపల్ కేంద్రంలో ప్రయాణికులు నిలవడానికి కనీసం బస్‌సెల్టర్ కూడా లేని పరిస్థితి ఉన్నదన్నారు.మండలంలో గిరిజన ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని చెప్పారు. అలాగే నియోజకవర్గంలో సామాన్యునికి రక్షణ కరువైందని, ఎవరైనా అధికార పార్టీ ఆగడాలను ప్రశ్నిస్తే వారిపై వారి అనుచరులతో దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు.తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత మాజీ మంత్రిరాంరెడ్డి దామోదర్‌రెడ్డికే దక్కిందన్నారు.ఈ సమావేశంలో పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు పేరాల వీరేష్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి హాఫిజ్, ఎంపీటీసీ జమ్మిలాల్, కౌన్సిలర్ భాస్కర్‌నాయక్, గిరిజన సెల్ అధ్యక్షుడు ప్రేమ్‌సాగర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొత్తపల్లిఉపేందర్, బోండ్ల వంశీ,మాజీ ఎంపీటీసీ దుప్పెల్లి అబ్బాస్, రామోజీ తదితరులు పాల్గొన్నారు.



మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి

నవతెలంగాణ-భువనగిరి

ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్‌పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.శనివారం వైఎస్ విగ్రహానికి డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు.డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్‌కు, ప్రజలకు చేసిన సేవలు మరువలేన్నారు.1600 కిలోమీటర్ల పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని ఆనాటి సీఎం చంద్రబాబునాయుడి ప్రభుత్వంపై పోరాడి కాంగ్రెస్‌ను గెలిపించారన్నారు.ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ఆరోగ్యశ్రీ, 108, రైతులకు ఉచిత కరెంటు ,రైతులకు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ ద్వారా ఎంతోమంది పేదలకు గుండె చికిత్స ఆపరేషన్లు చేసుకున్నారని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని జోస్యంచెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేశ్, టీపీసీసీ సభ్యులు తంగెళ్లపల్లి రవికుమార్, మండలఅధ్యక్షులు జంగయ్యయాదవ్, చిక్కుల వెంకటేశ్,కుక్కదూగు సోమయ్య, దొనకొండ వనిత రాములు ,బీసుకుంట్ల సత్యనారాయణ, పట్కర్, సత్య నారాయణ, కోళ్ల గంగాభవాని, ఎండి. మజార్, అవేజ్, కోట పెద్దస్వామి, పిట్టల బాలరాజ్, ఆదినారాయణ, కొండమడుగు వేణు, తాడూరు నర్సింహ, గుర్రం శ్రీనివాస్, కృష్ణయాదవ్, కరంకొండ వెంకటేశ్, ఎండినజీమా, సలావుద్దీన్, పచ్చల జగన్,ఎండి ఆబిద్ అలీ పాల్గొన్నారు.


భువనగిరిలో...


ఆలేరులో...

బొమ్మలరామారం : మండలకేంద్రంలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు.ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌టీపీ జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్‌గౌడ్, స్టాఫ్‌నర్స్ లలిత, హెల్త్‌అసిస్టెంట్ ప్రవీణ్, సిబ్బంది రాజేశ్వరి, శివరాణి, బత్తులలక్ష్మయ్య, తుమ్మలనర్సింహ, ఇండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

రామన్నపేట: మండలకేంద్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు వైఎస్ఆర్ జయంతి నిర్వహించారు.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సాల్వేరు అశోక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్,ఎస్సీసెల్ మండలఅధ్యక్షులు గురుకు శివ, యువజన కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ జానీ, మైనార్టీ సెల్ మండలప్రెసిడెంట్ మొహమ్మద్ మహబూబ్ అలీ, మండలకిసాన్ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఎజాస్, మండల కాంగ్రెస్ నాయకులు నోముల లింగస్వామి, కంచి మల్లేష్, మొహమ్మద్ లతీఫ్, రామిణి అంజయ్య, ఎండి ఇబ్రహీం, చంద్రయ్య, లక్ష్మణ్, రమేష్, వెంకటేష్, శీను, ఇంతియాజ్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్లో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్యార నరేష్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి చనిపోయి పదమూడు సంవత్సరాలు గడిచిన ఇంకా ప్రజల మధ్యలో వున్నాడని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆలేరు మండల అధ్యక్షుడు కొత్తోజు నర్సింహాచారి,మైనార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ జనిమియా,రాజాపేట మండల అధ్యక్షుడు రాంగల్ల శ్రీనివాస్,మండల ప్రచార కార్యదర్శి గొల్లపల్లి ప్రసాద్,రగాళ్ళ విజయ్,బండ్రు ఆంజనేయులు,గ్యార ప్రవీణ్,కాంతి దాస్ పాల్గొన్నారు.

పేదల గుండెల్లో చిరస్మరణీయుడు వైఎస్ఆర్

• 74లీటర్ల పాలతో అభిషేకం చేసిన సాజిద్‌ఖాన్

నవతెలంగాణ-సూర్యాపేట

మాజీ ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని కాంగ్రెస్ జిల్లా నాయకుడు సాజిద్‌ఖాన్ అన్నారు.శనివారం స్థానిక ఖమ్మం క్రాస్‌రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ సీఎం రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి, 74 లీటర్లతో పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన మహానేత వైఎస్ఆర్ అని కొనియాడారు.కాంగ్రెస్ పాలనలో మైనార్టీలకు పెద్దపీట వేశారని గుర్తుచేశారు.ప్రజల ఆకాంక్షలను, వైఎస్ఆర్ ఆశయాలను నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ అభిమానులు రాజాబాబుగౌడ్, ఉప్పల మధు, ఉపేందర్‌రెడ్డి, రాజు, యలమంచమ్మ,మంగమ్మ,సుజాత పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళన సభ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మెన్ మందుల సామెల్ శనివారం ఆత్మీయ సమ్మేళన సభ పోస్టర్‌ను అభిమానులతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తారీఖున తుంగతుర్తిలోని సిరి ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళన సభ ఉంటుందన్నారు.సమ్మేళన సభకు మండలాలలో, వివిధ గ్రామాలలో నుండి స్వచ్ఛందంగా పెద్దఎత్తున ప్రజలు రావాలని కోరారు.ఆయన వెంట కూరాకుల యాదగిరి, బాల్యంల నర్సయ్య, బోడ యాదగిరి, బాబురావు, పాల్గొన్నారు.

వైఎస్సార్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్

ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన సాగించిన వైయస్సార్ సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, కేతేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంపాసాటి శ్రీనివాస్‌యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నామిరెడ్డి కృష్ణారెడ్డి, దోనాల సాయిరెడ్డి, ఏనుగు వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ దైద స్వప్న, మహిళా కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దేవిక, అబ్దుల్ మజీద్ పాల్గొన్నారు.

కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో...

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, యాస కర్ణాకర్ రెడ్డి, బొప్పని యాదగిరి, పల్ రెడ్డి ఉపేందర్ రెడ్డి, యానాల శ్రీనివాస్ రెడ్డి, కందాల వెంకట్ రెడ్డి, ఎలిజాల నాగరాజు, మామిడికాయల నాగయ్య, మహిళా నాయకులు కొండ అంజమ్మ, సిరిగి జ్యోతి, ఆవుల వేణు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74 వ జయంతి కార్యక్రమాన్ని వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహాన్నికి వైయస్సార్ టీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పర్వతం వేణు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇస్రం శ్రీనివాస్, విజయ్, కృష్ణయ్య, మంగినపల్లి కృష్ణ, కట్ట రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ

మిర్యాలగూడ : డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని శనివారం స్థానిక బంగారుగడ్డలో కౌన్సిలర్ చిలుకూరి సక్కుబాయమ్మ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పగిడి రామలింగయ్యయాదవ్, చిరుమర్తి కృష్ణయ్య డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, గంధం రామకృష్ణ, క్రికెటర్ జానీ, వార్డు ఇన్చార్జిలు బల్గురు శ్రీనివాస్, అబ్దుల్లా, ఉబ్బపల్లి కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు శనివారం మర్రిగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కుటుంబ సభ్యులు కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దం నరసింహ గౌడ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క తిరుపతయ్య, ఉపాధ్యక్షులు వెన్నమనేని సుధాకర్ రావు,ప్రధాన కార్యదర్శి సిద్దాపురం జంగయ్య, కోశాధికారి కొట్టం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని చిట్యాల పట్టణంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రేముడాల లింగస్వామి, జమాల శ్రీనివాస్ రెడ్డి ,జంపాల వెంకన్న, కందాటి రమేష్ రెడ్డి, ఎస్కే ఇబ్రహీం, పాల శివకుమార్ ,పోకల యేసు రత్నం ,జిట్టా చిన్నస్వామి ,గంగాపురం గణేష్ ,ముత్తిరెడ్డి, సూర్యపేట రవి నాయక్, శ్రీకాంత్ చారి, జనపాల నరేష్, రవి , సైదులు, జిట్ట శ్రీకాంత్, రవి తదితరులు పాల్గొన్నారు.


నార్కట్‌పల్లి

డిండి : దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ పథకాలు అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని డిండి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ సమావేశంలో డిండి మండలం కాంగ్రెస్ నాయకులు బల్మూరి లక్ష్మయ్య, అవుట మల్లేష్, పున్నదినేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోల వెంకటేష్, పొలం లక్ష్మణ్, ఎదుర్ల రామకృష్ణ, మూడావత్ హరిచంద్ నాయక్, మొహమ్మద్ ఖాదర్, ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : చిట్యాల మండలం వెల్మినేడు గ్రామంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నాయకులు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంఛార్జి పోకల అశోక్ కేక్ కట్ చేసి, వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైఎస్ రాజశేఖర్ రెడ్డి నేటికి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఇతర నేతలు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకల ను శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఎంపీటీసీ -3 లిపాశం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ప్రజ్ఞపురం సత్యనారాయణ, ఎస్.కె సమద్, వేముల నరసింహ ,పుల్లంల లింగయ్య,వెంకన్న,బైరోజు వెంకటాచారి, లింగాల రాములు, మంద అంజమ్మ, ప్రజ్ఞపురం శ్రవణ్, కుమార్ వడ్డేపల్లి శ్రీను,జానీ, జిల్లా చిన్న, తదితరులు పాల్గొన్నారు.

మాలల యుద్ధభేరి సభను జయప్రదం చేయాలి


- మాల ప్రజాసంఘాల జేపీసీ జాతీయ చైర్మెన్ చెన్నయ్య

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



మాలల హక్కుల సాధన కోసం ఆగస్టు 13న హైదరాబాదులో నిర్వహించే యుద్ధభేరిని జయప్రదం చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి దళితుల సమగ్ర అభివృద్ధికి ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన దళిత బంధు పథకం మొదటి విడుతలో మాలలకు అన్యాయం జరిగిందని రెండవ విడుతలో నైనా మాల లకు 50 శాతం తగ్గకుండా దళిత బంధు యూనిట్లను కేటాయించేలా ముఖ్యమంత్రి చొరవ చూపాలని మాల ప్రజా సంఘాల జేఏసీ జాతీయ చైర్మన్ జీ. చెన్నయ్య డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో మాల యుద్ధభేరి సభ సన్నాహక సమావేశం మాల ప్రజా సంఘాల జేఏసీ జిల్లా ముఖ్య నాయకులలో జేఏసీ జిల్లా కన్వీనర్ లకుమాళ్ళ మధుబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముందు క్లాక్ టవర్ సెంటర్ నుంచి అంబేద్కర్ భవన్ వరకు ర్యాలీగా వచ్చి డాక్టర్ బిఆర్ అంబేద్కర్, సాయిచంద్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ చెన్నయ్య మాట్లాడారు. గౌరవ అతిథిలుగా హాజరైన వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు,గోపోజు రమేష్,డాక్టర్ మంచాల లింగస్వామి, మన్నే శ్రీధర్ రావు, ఇందిరా, రాష్ట్ర కన్వీనర్లుగాజుల నాగరాజు,వలికి కృష్ణమూర్తి, తలారి రాజు,దాసరి సత్యనారాయణలు పాల్గొని ప్రసంగిస్తూ మారాలకు అన్ని రాజకీయ పార్టీలు రాబోయే ఎన్నికల్లో 10 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ సీట్లకు తగ్గకుండా కేటాయించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రజిని సాయి చందుకు గిడ్డంగుల సంస్థ చైర్మెన్‌గా నియమించి వారి కుటుంబాన్ని అక్కున చేర్చుకున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి మాల ప్రజా సంఘాల జేఏసీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశం అనంతరం ప్రముఖ కవిరచయిత భూతం ముత్యాలును ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు,రాష్ట్ర మహిళా కార్యదర్శి చప్పిడి సావిత్రి,రాష్ట్ర నాయకులు రమణా, జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల వెంకయ్య, చింతమల్ల పాండురంగయ్య, వెంకన్న, జంగయ్య, కిరణం అంజయ్య, నరేష్, సృజన్ రెడ్డి, మల్లబాబు, కృష్ణ, మల్లేష్, చింతమల్ల చిన్న వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

తల్లి జ్ఞాపకార్థం బెంచీలు బహూకరణ



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి గ్రామానికి చెందిన ప్రజ్ఞాపురం రామకృష్ణ (ఆర్‌కె) పద్మ దంపతులు వారి తల్లి ప్రజ్ఞాపురం భారతమ్మ జ్ఞాపకార్థంగా గోపలాయపల్లి గ్రామానికి రెండు సిమెంట్ బెంచీలు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపురం రామకృష్ణ, ఆ గ్రామ వార్డు సభ్యులు మచ్చ నరేష్, తదితరులు పాల్గొన్నారు.



అరెస్టులు కాదు.. విభజన హామీలు నెరవేర్చి స్వేచ్ఛగా పర్యటించండి

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి

నవతెలంగాణ-దేవరకొండ

అరెస్టులు చేయడం కాదని విభజన హామీలను అమలు చేసి తెలంగాణలో స్వేచ్ఛగా పర్యటించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో సిపిఐ దేవరకొండ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విభజన చట్టాలను తుంగలో తొక్కి రాజకీయ కక్షతో తెలంగాణకు అడుగడుగునా అన్యాయం చేస్తున్న నరేంద్ర మోడీకి తెలంగాణ గడ్డపై అడుగు పెట్టే నైతిక హక్కు లేదని, గడిచిన తొమ్మిదేళ్ళలో తెలంగాణకు ఏం చుశారో చెప్పాలని నిలదీస్తున్న తెలంగాణ సమాజానికి సమాదానం చెప్పకుండా అబద్దాపు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. విభజన చట్టంలోని బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు, సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హెూదా వంటి హామీలను నెరవేర్చకుండా కేంద్రం తెలంగాణ పట్ల వివక్షత చూపుతుందన్నారు. ఈ సమావేశంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి రమావత్ అజయ నాయక్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, ఎండి. మైనోద్దీన్, తూం బుచ్చిరెడ్డి, పార్లపల్లి కేశవరెడ్డి, పోలే వెంకటయ్య, యాసాని పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాళికామాత ఉత్సవ విగ్రహం ఊరేగింపు

నవతెలంగాణ-నకిరేకల్

స్వయంభు కాళికామాత దేవాలయంలో 11వ సంవత్సర ఆషాడ మాస బోనాల పండుగ ఉత్సవాలలో భాగంగా శనివారం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని స్థానిక రామలింగేశ్వర స్వామి దేవాలయం నుండి డప్పు చప్పుళ్ల మధ్య అంగరంగ వైభవంగా ఉత్సవ విగ్రహాన్ని పట్టణ పురవీధుల గుండా ఊరేగింపుగా కాళికామాత దేవాలయానికి తీసుకెళ్లారు. అనంతరం అమ్మవారికి భక్తులచే ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాజుల సుకన్య, పోతుల సునీత, ఆలయ అధ్యక్షుడు ఎల్లపురెడ్డి యాదగిరిరెడ్డి, గౌరవ అధ్యక్షుడు బ్రహ్మదేవర రవిశంకర్, కందాల లక్ష్మీనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులకు అండగా ఎంపీపీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఈనెల 5వ తేదీన కొండమల్లేపల్లి పట్టణంలోని దేవరకొండ రోడ్‌లో ఉంటున్న సయ్యద్ సమీనా బేగంను భర్త సయ్యద్ రెహమాన్ మద్యం సేవించి భార్య సమీనాను హతమార్చగా భర్త రెహమాన్ చెట్టుకు ఉరేసుకొని చనిపోవడంతో వీళ్ళ ముగ్గురు చిన్నారులు అనాధలు అయ్యారు. విషయం తెలుసుకున్న కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు శనివారం చిన్నారులు ఉంటున్న అమ్మమ్మ తాతయ్యల ఇంటి వద్దకు వెళ్లి చిన్నారులను చేరదీసి వారి అమ్మమ్మ తాతను పరామర్శించారు. అనంతరం ఎంపీపీ పిల్లలను ఓ మంచి హాస్టల్‌లో చేర్పించి చదువులు చదివించే బాధ్యత తనదేనని హామీ ఇచ్చి ఓ పెద్ద మనసు చాటుకున్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన అండేకర్ మోతిలాల్ గత వారం రోజుల క్రితం కరెంట్ షాక్‌తో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన రైతు బంధు సమితి జిల్లా సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లంపల్లి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లంపల్లి సుధీర్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మల వెంకటయ్య, అండేకర్ రమేష్, నల్లగంటి రాములు, నల్లగాసు శేఖర్, గోరేటి యాదగిరి, గాదుదుల రమేష్, గణేష్, గండు యాదగిరి, నల్లగంటి రవి, ఏడ్పుల రవి, నల్లగాసు వెంకటయ్య, ముష్టిపల్లి రవి, రాములు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో తారాస్థాయికి చేరిన విభేదాలు

తుంగతుర్తి సీఐగా బ్రహ్మమురారి

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి సర్కిల్ నూతన సీఐగా బ్రహ్మ మురారి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గద్వాల జిల్లాలోని డీసీఆర్‌బీలో ఉంటూ తుంగతుర్తి సీఐగా బదిలీ అయ్యారు. ఇక్కడ ఉన్న సీఐ నాగార్జునగౌడ్‌ను సూర్యాపేట డీఎస్‌బీకి బదిలీ చేశారు. ఈ సందర్భంగా నూతన సీఐ బ్రహ్మమురారి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానన్నారు. అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం నూతన సీఐకి పూర్వ సీఐ నాగార్జునగౌడ్ పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.



వైఎస్సార్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-కోదాడరూరల్

జనహృదయ నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు అన్నారు. శనివారం వైయస్సార్ జయంతి సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గంధం యాదగిరి, శ్రీనివాసరెడ్డి, నాయకులు బాల్‌రెడ్డి, పాలూరి సత్యనారాయణ, బాగ్దాద్, బాజన్, కోటేశ్వరరావు, వెంకటాచారి, మాతంగి బసవయ్య, సైదిబాబు శోభన్ తదితరులు పాల్గొన్నారు.

అర్జున్ మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు

నవతెలంగాణ-కోదాడరూరల్

కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పాలకి అర్జున్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో ఎంపీటీసీ అర్జున్ మొదటి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని అర్జున్ చిత్రపటానికి పూలమాలవేసి గననివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, మండల ఉపాధ్యక్షులు ఈర్ల సీతారామరెడ్డి , నాయకులు పాల్గొన్నారు.

గీతకార్మికుడికి గాయాలు

నవతెలంగాణ-గుండాల

మండలంలోని సుద్దాల గ్రామంలో గీత కార్మికుడు తాటి చెట్టు పైనుండి పడి గాయాలపాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బీసు వెంకటయ్య అనే వ్యక్తి రోజువారీ కులవృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కడానికి వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి జారి పడటంతో తీవ్ర గాయాలవడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించినట్టు తెలిపారు..



చివ్వెంలలో...

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-చివ్వెంల

గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్ల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె శనివారం మూడవ రోజుకు చేరుకుంది. చివ్వెంల మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు దీక్షలో కూర్చొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు సాగర్, రాంబాబు, కృష్ణ, మంగ్య, వెంకులు, రవి, భిక్షం, శంకర్, భిక్షం, శ్రీను, ఉప్పలయ్య, పూలమ్మ, రాణి తదితరులు పాల్గొన్నారు.

మోతె: ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న జీపీ కార్మికుల సమ్మెకు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి గంట నాగయ్య మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, మండల అధ్యక్షులు చిట్యాల రవిచంద్ర, జలగం తిరుపతయ్య, స్కైలాబ్, ఉపేందర్, వెంకన్న పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-చండూర్

మున్సిపల్ కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేడు ఉచిత వైద్య శిబిరం స్థానిక గగన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఏర్పాటు చేయనట్లు హాస్పిటల్ కమిటీ నిర్వాహకులు శనివారం ఒక ప్రకటన తెలిపారు. మండల, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచితంగా షుగర్, థైరాయిడ్ టెస్ట్ చేయనున్నట్టు పేర్కొన్నారు.

- వైస్‌చైర్మెన్ నాగేశ్వరరావుపై జాయింట్ కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానం నోటీసు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రెండున్నర సంవత్సరాలకుపైగా హుజూర్‌నగర్ మున్సిపాలిటీలో అంతర్గతంగా కొనసాగుతున్న విభేదాలు తారా స్థాయికి చేరుకున్నాయి. వైస్ చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావుపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని 19 మంది కౌన్సిలర్లు తీర్మానం చేసిన కాపీని జేసీ హేమంత పాటిల్‌కు శుక్రవారం కౌన్సిలర్లు అందజేశారు. వైస్ చైర్మెన్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ తన పదవిని దుర్వినియోగం చేస్తూ మున్సిపాలిటీలో వేగవంతంగా అభివృద్ధి పనులు జరగకుండా అడ్డుపడుతున్నాడని మున్సిపాలిటీని ఆర్థికంగా దెబ్బతీస్తున్నాడని ఆరోపణలను అధికార పార్టీ మున్సిపాలిటీ కౌన్సిలర్లు చేస్తున్నారు. దేనితో గత కొంతకాలంగా సాగుతున్న అంతర్గత విభేదాలు భగ్గుమన్నారు. అధికార ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు కౌన్సిలర్లు ఏకమైవైస్ చైర్మెన్ వైస్ చైర్మెన్‌పై ఫిర్యాదు చేయటం చర్చనీయాంశంగా మారింది. మున్సిపాలిటీలో అధికార పార్టీ పాలకవర్గంలో విభేదాలు బయటపడటంతో అనేక



రకాలుగా ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇక్కడ చైర్మెన్‌కి గెల్లి అర్చన అధికార పార్టీ నాయకుల ఒత్తిడి వల్ల మున్సిపాలిటీకి సంబంధించిన ఏ నిర్ణయం కూడా పూర్తిస్థాయిలో స్వతంత్రంగా తీసుకోలేకపోతున్నది చైర్మెన్ కుర్చీలో ఒక బొమ్మ లేక కూర్చోబెడుతున్నారే తప్ప ఏ స్వేచ్ఛను ఏ నిర్ణయం తీసుకునే అధికారాన్ని ఆమెకు ఇవ్వడం లేదు.. ఆమె తీసుకునే ప్రతి నిర్ణయాన్ని కూడా అమలు కాకుండా కొంతమంది కౌన్సిలర్లు అధికార పార్టీ నాయకులు అడ్డుపడుతున్నారనే ఆరోపణలు వస్తున్నారు. గత కొంతకాలంగా పరిపాలనలో అడ్డంకులు ఏర్పడుతున్నాయి చైర్మెన్ ఎవరికీ చెప్పుకోలేని బాధను మనసులో అనుభవిస్తున్నారు తాము మునిసిపల్ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేశామని బాధను అనుభవిస్తుంది రాష్ట్రంలోనూ జిల్లాలోనూ ఎక్కడ లేని విధంగా ఇక్కడ అంతర్గత పోరు ఇబ్బందులను ఎదుర్కొంటుంది. పాలకవర్గంలోని కౌన్సిలర్లు కూడా విలువ లేకుండా పోయింది తాము నా మమాత్రంగా అద్దంలో షోకేస్ బొమ్మల మాదిరిగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని, తమ ఆవేదన వెలిబుచ్చుతున్నారు. తమ వార్డుకు సంబంధించిన చిన్న చిన్న పనులు కూడా తాము చేయించలేకపోతున్నామని తమకు మున్సిపాలిటీ విలువ లేకుండా పోయిందని తెలియజేస్తున్నారు. నియోజకవర్గ కేంద్రంలో ఉన్న మున్సిపాలిటీలో ఇ టువంటి విభేదాలు రావడంతో పట్టణ ప్రజలు వివిధ రకాలుగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీలో అధికార పార్టీ కౌన్సిలర్ల మధ్య ఉన్న విభేదాలు తొలగించి మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగేల బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

విషపుపురుగు కాటుతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-పెద్దవూర

విషపు పురుగు కాటుతో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దవూర మండలం కుంకుడుచేట్టు తండాకు చెందిన రామావత్ మాతృ (48) జూన్ 27 వ తేదిన తన వ్యవసాయ భూమి వద్ద నుండి పశువుల మేత కోసం గడ్డి మోపు తీసుకొని ఇంటికి వస్తున్న క్రమంలో ఆ గడ్డిలో ఎదో గుర్తు తెలియని విష పురుగు కరవడంతో అతని చికిత్స నిమిత్తం మొదట మిర్యాలగూడలోని బాలాజీ ఆసుపత్రికు తీసుకెళ్లారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. అతని పరిస్థితి విషమించడంతో శనివారం తిరిగి నాగార్జున సాగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి, చికిత్స చేయిస్తుండగా సాయంత్రం చనిపోయారు. మృతుడి రెండో భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కినసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం తానేదార్‌పల్లి గ్రామానికి చెందిన సిరగోని అఖిల్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. శనివారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి 26వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును దళిత బంధు జిల్లా డైరెక్టర్ లపంగి నరసింహ ద్వారా బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు అఖిల్ సీఎం కేసీఆర్‌కు, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొగాకు సందీప్, సోమనాదం శోభన్ బాబు, సైదులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నేడు దామరచర్లలో విద్యుత్ కోత

నవతెలంగాణ-దామరచర్ల

దామరచర్ల సబ్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం 10 నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్ ఏఈ ఎల్ .శ్రీను నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని కోరారు.

'హామీలను అమలు చేయడంలో కేంద్ర విఫలం'

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వస్కుల మట్టయ్య అన్నారు. గతంలో ఢిల్లీలో రైతులు చేపట్టిన నిరసనకు తలోగ్గిన కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ నల్ల చట్టాలను ఉపసంహరించుకుందని ఆ సమయంలో రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద తెలంగాణ ప్రాంత గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ విస్తృతస్థాయి సమావేశాల కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకపోతే ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు సైదమ్మ, నాయకుల కిరణ్, కాశి, మోహన్‌నాయక్, జ్యోతి, వీరన్న, సందీప్, సైదానాయక్, ఆదిలక్ష్మి, లింగమ్మ, కార్తీక్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో నకిలీ విత్తనాల కలకలం

- తిరుమల ఫెర్టిలైజర్ షాప్‌లో నకిలీ విత్తనాల అమ్మకం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో నకిలీ విత్తనాల కలకలం వెలుగులోకి వచ్చింది. తిరుమలగిరి పట్టణానికి చెందిన రైతు వేల్పుల లింగయ్య తెలిపిన వివరాల ప్రకారం తిరుమలగిరి పట్టణ కేంద్రంలోని తిరుమల ఫెర్టిలైజర్ షాప్ లో విత్తనాల కోసం వెళ్లగా షాప్ యజమాని కావేరి టిల్లు విత్తనాలు బాగా ఉన్నాయని ఇవి ఎక్కువ దిగుబడి వస్తుందని చెప్పి మాయమాటలు చెప్పి 10 కేజీల బస్తా 1100 రూపాయలు ధర ప్రకారం, రెండు బస్తాలు అమ్మినాడని రైతు తెలిపారు. పాటిని తీసుకుని వెళ్లగా అది పూర్తిగా నకిలీ విత్తనాలను రైతు గమనించి షాప్ యజమానికి ఫోన్ చేయగా తిరుమల ఫెర్టిలైజర్స్ సంబంధించిన షాప్ యజమాని వెంటనే అప్రమత్తమై సదరు రైతు దగ్గరికి వచ్చి తమ తప్పును కప్పించుకొని ప్రయత్నం చేశాడు. ఏదోరకంగా విషయాన్ని బయటకు పోకుండా ఇచ్చిన రెండు బస్తాలను తిరిగి తన షాప్ కి తీసుకువచ్చి మరో రకం బస్తాల్లో రైతుకు ఇచ్చాడు. దీనిపై షాప్ యజమానిని వివరాలు అడగగా అవి కావేరి కంపెనీ నుంచి వచ్చాయని, ద వాటికి మాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పి తప్పించుకున్నారు. దీనిపై కంపెనీ సూపర్వైజర్ ని ప్రశ్నించగా కంపెనీ నుంచి వచ్చిన విత్తనాలని, వాటిలో అలాంటి తప్పు జరగదు అని చెప్పి ఏదో పొరపాటున వచ్చాయని తప్పును కప్పిపుచ్చుకున్నారు. ఇలాంటి కల్తీ విత్తనాల బస్తాలను మండలంలోని చాలామందికి మోసపూరితంగా అమ్మకాలు జరిగాయాని వెంటనే ప్రభుత్వ అధికారులు షాపు యజమాని పై కఠినమైన చర్యలు తీసుకో వాలని షాపును వెంటనే సిజ్ చేయాలనీ రైతులు కోరారు. ఈవిషయవమై అగ్రికల్చర్ ఏడీని వివరణ కోరగా బాధితులు ఎటువంటి సమాచారం మాకు తెలియపరచలేదు. అయినప్పటికీ ఫెర్టిలైజర్ షాప్‌పై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటాం.



కేజీబీవీలో ఇంటర్ అడ్మిషన్స్‌కు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఈ సంవత్సరం నుండి నూతనంగా ప్రవేశపెట్టిన ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ ఇంగ్లీష్ మీడియం గ్రూపులలో అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్టు పాఠశాల ప్రత్యేక అధికారి డీ.విజయశ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థినిలు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన గన్నెబోయిన సైదులు లారీడ్రైవర్‌గా పనిచేస్తూ గత ఏడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో ప్రమాద భీమా క్రింద వచ్చిన రెండు లక్షల రూపాయల చెక్కును సైదులు భార్య గన్నెబోయిన జ్యోతికి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వం ప్రతి కార్యకర్తకు ప్రమాదభీమా కల్పిస్తూ, ప్రమాదవశాత్తూ చనిపోయిన వారి కుటూంబాలకు పరిహారం అందజేస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు గుమ్మడపు నరసింహారావు, తుమ్మలపల్లి సర్పంచ్ కొలుకులపల్లి చెన్నయ్య, వడ్డేపల్లి సర్పంచ్ బుషిపాక లీలా నగేశ్, బీఆర్‌ఎస్ నాయకులు పోగుల వెంకట్‌రెడ్డి, నడింపల్లి యాదయ్య, వట్టికోటి సుదాకర్ తదితరులు పాల్గొన్నారు.

